సంపుటి : 18
సంచిక : 118
Vol : 18
Issue : 118



RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శుక్రవారం 3 జూలై 2026
Warangal, Friday 3 July 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
♦ హనుమకొండ ♦ కరీంనగర్
♦ భూపాలపల్లి ♦ పెద్దపల్లి/రామగుండం
♦ జనగామ ♦ మహబూబాబాద్
♦ హైదరాబాద్ ♦ నిజామాబాద్
Cell : 9493019044
9618509859




## సవాళ్ల లొల్లి!

- హైదరాబాద్‌లో ఉద్రిక్తత..
- తెలంగాణ భవన్ వద్ద పోలీసుల లాఠీచార్జీ..
- చర్చకు వెళ్తుండగా హరీష్ రావు, బీఆర్ఎస్ నేతల అరెస్ట్
- అవినీతి, అప్పులపై చర్చకు గన్‌పార్క్ వద్దకు మంత్రులు
- చర్చకు సిద్ధమంటూ బయలుదేరిన హరీష్‌రావు
- తెలంగాణ భవన్‌వద్ద రణరంగం... అరెస్టులు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ అప్పులు, గురుకుల టెండర్ల అక్రమాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య రేగిన 'బహిరంగ చర్చ' సవాల్ గురువారం భాగ్యనగరంలో తీవ్ర రణరంగంగా మారింది. గన్‌పార్క్ వద్దకు వెళ్లేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ నేతలను తెలంగాణ భవన్ గేటు వద్దే పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నడిచింది. ఈ క్రమంలో జరిగిన తోపులాట, పోలీసుల లాఠీఛార్జ్ కారణంగా మాజీ మంత్రి హరీష్ రావు కింద పడిపోయారు. ఆ తర్వాత హరీష్ రావుతో పాటు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్‌లను

(మిగతా 2లో...)



## ఆర్థిక వ్యవస్థ దూకుడు

- ఎన్ని సవాళ్లు ఎదరైనా తగ్గేదేలే..
- అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా స్థానం
- 2025-26లో 7.7 శాతం వృద్ధి నమోదు

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు, అంతర్జాతీయ సవాళ్ల మధ్య భారత ఆర్థికవ్యవస్థ సరికొత్త రికార్డులతో దూసుకుపోతుంది. దేశీయ డిమాండ్, పటిష్టమైన పెట్టుబడుల అండతో భారత్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రభుత్వ తాజా ఆర్థిక గణాంకాల ప్రకారం.. జీడీపీ, జీఎస్టీ వసూళు ,, మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ రంగాలు జూన్ 2026 నాటికి బంపర్ గ్రోత్‌ను నమోదు చేశాయి. 2025–26 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ ఏకంగా 7.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ముఖ్యంగా చివరి త్రైమాసికంలో వృద్ధి రేటు గతేడాది 7శాతం నుండి 7.8 శాతానికి చేరింది. మాన్యుఫ్యాక్చరింగ్, సేవా రంగాలు, వినియోగం, పెట్టుబడులు ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

**రికార్డు స్థాయిలో జీఎస్టీ, పన్ను వసూళ్లు**

దేశంలో ఆర్థిక కార్యకలాపాలు ఎంత జోరుగా సాగుతున్నాయో చెప్పడానికి పన్ను వసూళ్లే నిదర్శనం.

జీఎస్టీ కలెక్షన్స్: జూన్ 2026 లో స్థూల జీఎస్టీ వసూళ్లు గతేడాదితో పోలిస్తే 13.9శాతం పెరిగి ఏకంగా రూ.1.95 లక్షల కోట్లకు చేరాయి.

(మిగతా 2లో...)

## టీచర్లు, సిబ్బందికి 'భోజనం'

### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు.. ఆకలితో అలమటించకుండా ఉండేందుకు గత ప్రభుత్వాలు.. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా తీసుకువచ్చింది. అంతేకాకుండా ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ బ్రేక్‌ఫాస్ట్, మిడ్ డే మీల్స్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలతోపాటు కాలేజీల్లో చదివే విద్యార్థులకు రెండు పూటలా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయానికి తెరతీసింది. (మిగతా 2లో)



## రాక్షస భటుడు

### ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితుడిపైనే చేయిచేసుకున్న ఎస్ఐ?

2వ పేజీలో..

100కు ఎన్నిసార్లు కాల్ చేస్తావంటూ ఫైర్...




- దుర్భాషలాడుతూ కొట్టిన ఎస్ఐ..!
- తనలోతానే మదనపడుతున్న బాధితుడు
- పోలీసులతో పేచీ ఎందుకని బాధితుడు సైలెంట్..
- ఆక్రమణ దారులకే పోలీసులు కొమ్ముకాస్తున్నారా?
- భూమి విషయంలో బాధితుడికి న్యాయం జరిగేనా?

## నిబంధనలు సామాన్యులకేనా?

### కార్పొరేట్‌కు ట్రాఫిక్ రూల్స్ వర్తించవా?

- సామాన్యులకు చలానాలు... కార్పొరేట్‌కు మినహాయింపా!
- ఆ మార్ట్‌కు ప్రత్యేక చట్టమా..?



**ఖమ్మం జిల్లా ప్రతినిధి–పీపుల్స్ డైరీ :** ఖమ్మం నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్య ప్రజలపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వద్ద మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. పట్టణంలోని ఒక కార్పొరేట్ మార్ట్ వద్ద వినియోగదారుల కోసం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయబడుతున్నాయి. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, సదరు మార్ట్ యాజమాన్యం రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలను పోలీసులు తీసుకెళ్లినా మాకు సంబంధం లేదు. అనే బోర్డు ఏర్పాటు చేసి తమ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలను ఆకర్షించి వ్యాపారం చేసే సంస్థ, వారి వాహనాల పార్కింగ్‌కు

(మిగతా 2లో...)

## భూపాలపల్లి




## గిదేంది 'సర్'


- గ్రామాల్లో ఎస్ఐఆర్‌తో తిప్పలు
- అధికారుల అవగాహన లోపం
- ప్రజల్లో తీవ్ర గందరగోళం..
- అనేక సందేహాలు, చిక్కులు

భూపాలపల్లి జులై 3 (పీపుల్స్ డైరీ) : తెలంగాణలో 'సర్' పేరుతో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందజేస్తున్న (బి ఎల్ ఓ) లు వాటిని నింపాలని చెబుతున్నా, చదువురాని వారు, వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫారంలో చిన్న పొరపాటు జరిగినా యాప్ అంగీకరించకపోవడంతో చదువుకున్నవారే ఇబ్బందిపడుతున్న పరిస్థితి నెలకొంది..

భారత ఎన్నికల సంఘం చేపట్టిన 'సర్' ప్రత్యేక సర్వేలో భాగంగా ఇళ్లకొచ్చే బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఎల్ ఓ) ఇచ్చే ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేయడంలో చాలా మందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సరైన సమాచారం లేకపోవడం, ఫారంలోని వివరాలు అర్థం కాకపోవడం వల్ల ఈ గందరగోళం ఏర్పడుతోంది.

ఫారంలో పాత ఓటర్ ఐడీ నంబర్, ఆధార్ వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు నింపడంలో అవగాహన లోపిస్తోంది. సమయానికి బీఎల్‌వోలు అందుబాటులో లేకపోవడం లేదా హడావిడిగా ఫారాలు వదిలి వెళ్లడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. 2002 రెండుకు ముందు ఓటు హక్కు ఉంటే నింపే విధానంలో తికమక పడుతున్నారు. ముఖ్యంగా 2002 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదు. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేది. 2014లో (మిగతా 2లో...)

15 రోజుల్లో మూడో దాడి...




## కోతుల బెడద...



## గణపురం గడగడ!

- చిన్నారిపై విరుచుకుపడ్డ కోతుల గుంపు
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికార యంత్రాంగం
- వార్తలు వచ్చినా మారని పరిస్థితి
- ఎన్నికల వేళ మాటలు... ఇప్పుడు మౌనమేనా...?
- ఇంకెంతమంది గాయపడితే చర్యలు?
- "పాఠశాలకు వెళ్లే పిల్లలకు రక్షణ ఎక్కడ?"

**పీపుల్స్‌డైరీ–గణపురం :** గణపురం మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. ప్రజలు బయటకు అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చిన్నారులను పాఠశాలకు పంపడం తల్లిదండ్రులకు పెద్ద సవాలుగా మారింది. గ్రామ వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కోతులు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయో తెలియని పరిస్థితి ఉండటంతో ప్రజలు భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారు. ఈ భయానక పరిస్థితికి నిదర్శనంగా గురువారం ఉదయం పాఠశాలకు వెళుతుండగా చిన్నారి పడిదల వర్షితపై కోతుల గుంపు ఒక్కసారిగా విరుచుకుపడింది. చిన్నారి భయంతో కేకలు వేయగా, అక్కడే ఉన్న స్థానికులు పరుగెత్తుకొచ్చి కోతులను తరిమికొట్టారు. (మిగతా 2లో...)

# ‘రాక్షస’భటుడు..

*సొంత చెమటతో కొనుక్కున్న భూమిలో పచ్చని పంటను పెంచుకుంటే, కబ్జాదారుడి కన్ను పడింది. గడ్డి మందు చల్లి పంటనే చంపాలనుకున్నాడు. భయంతో వణికిన రైతు “100”కు ఫోన్ చేశాడు... ప్రాణం, పంట కాపాడుతారని ఆశించాడు... కానీ స్పందించాల్సిన స్వరం, “ఎందుకు డయల్ చేశావు?” అంటూ దుర్భాషలతో గుండెను గాయపరిచింది. సాయం కోసం వెళ్లిన అడుగులకు, చేయి చేసుకున్న చేదు అనుభవం ఎదురైంది. న్యాయం కోసం వచ్చినవాడే నేరస్థుడిలా నిలబడాల్సి వచ్చింది....*

**దుగ్గొండి (నిఘా టీం)**

రక్షణ కల్పించాల్సిన పోలీసులే ‘రాక్షస’భటులుగా మారితే ఇక సామాన్యుడికి దిక్కెవరు? బాధితులకు అండగా నిలవాల్సిన ఖాకీలే కబ్జాదారులకు కొమ్ముకాస్తూ, ప్రశ్నించిన వారిపై ప్రతాపం చూపిస్తున్న ఘటన దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఒక భూ బాధితుడిపై దుగ్గొండి ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించి, చేయి చేసుకున్న వైనం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం... సదరు భూ బాధితుడు దాదాపు 25 సంవత్సరాల క్రితం కోర్టు ద్వారా చట్టబద్ధంగా ఒక భూమిని కొనుగోలు చేశాడు. అప్పటినుంచి ఆ సొంత భూమిలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవనం




సాగిస్తున్నాడు. అయితే, గత నాలుగు సంవత్సరాలుగా కొందరు కబ్జాదారులు ఆ భూమిపై కన్నేసి, బాధితుడిని రకరకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కబ్జాదారులు బాధితుడు సాగు చేసుకుంటున్న పంటను నష్టం చేయడానికి ప్రయత్నించారు. ఏకంగా పంటపై గడ్డి మందు (కలుపు నాశని) చల్లడంతో, తీవ్ర భయాందోళనకు గురైన బాధితుడు తక్షణ సహాయం కోసం ‘డయల్ 100’కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు.

**పోలీస్ స్టేషన్‌లో చుక్కెదురు..**

‘డయల్ 100’కు ఫిర్యాదు చేసిన అనంతరం, భూవివాదంపై సాయం కోరుతూ బాధితుడు దుగ్గొండి పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. అక్కడ బాధితుడికి న్యాయం జరగాల్సింది పోయి ఘోర పరాభవం ఎదురైంది. “100 కి ఎందుకు డయల్ చేశావు?” అంటూ ఆగ్రహంతో ఊగిపోయిన ఎస్సై, బాధితుడిని దుర్భాషలాడటమే కాకుండా.. అతనిపై చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది.

**గ్రామస్తుల ఆగ్రహం**

న్యాయం చేయాల్సిన పోలీసులే బాధితులపై చేయి చేసుకోవడం ఏంటని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ ఉదంతం రచ్చకెక్కకుండా, విషయం బయటికి పోకుండా ఉండేందుకు కొందరు పెద్దలతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం.

**భయాందోళనలో బాధితుడు...**

గత నాలుగు సంవత్సరాలుగా కబ్జాదారుల బెదిరింపులతో బాధితుడు నరకం అనుభవిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పుడు పోలీసుల ప్రవర్తనతో మరింత ఆందోళనకు గురవుతున్నట్టు సమాచారం. అయితే సదరు ఎస్ఐ తీరుతో ఒక్కసారిగా షాక్‌కు గురైన బాధితుడు తనలోతానే మదనపడుతున్నాడు. విషయం తనంతట తానుగా బయటపడితే ఎస్ఐతో పాటు పోలీసులు తనపై మరింత కక్షగట్టి ఏదైనా చేస్తారేమోనని ఎవరికీ చెప్పుకోకుండా భయపడుతున్నట్టు స్పష్టమవుతోంది. అంతేకాకుండా ఇప్పటికే బెదిరింపులు కూడా వస్తుండడంతో తన భూమి తనకు కాకుండా పోతుందనే భయంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్టు తెలుస్తోంది. ఈనోట ఆనోట గ్రామస్తులకు తెలియడంతో న్యాయం చేయాల్సిన పోలీసులే ఇలా క్రూరంగా ప్రవర్తించడం తగదని, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే అత్యుత్సాహం ప్రదర్శించిన ఎస్ఐపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితుడిపైనే చేయిచేసుకున్న ఎస్ఐ?
- 100కు ఎన్నిసార్లు కాల్ చేస్తావంటూ ఫైర్...
- దుర్భాషలాడుతూ కొట్టిన ఎస్ఐ..!
- తనలోతానే మదనపడుతున్న బాధితుడు
- పోలీసులతో పేచీ ఎందుకని బాధితుడు సైలెంట్..
- ఆక్రమణ దారులకే పోలీసులు కొమ్ముకాస్తున్నారా?
- భూమి విషయంలో బాధితుడికి న్యాయం జరిగేనా?

# కోతుల బెడద... గణపురం గడగడ...

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం గాయపడిన చిన్నారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. స్థానికులు సమయానికి స్పందించకపోయి ఉంటే మరింత పెద్ద ప్రమాదం జరిగేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ఒక్కటే కాదు. కేవలం 15 రోజుల క్రితమే మరో ఇద్దరిపై కోతులు దాడి చేసి గాయపరిచాయి. అయినప్పటికీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. దాడులు పునరావృతమవుతున్నా పరిస్థితి యథాతథంగానే కొనసాగుతోందని చెబుతున్నారు. ఉదయం పిల్లలు పాఠశాలలకు వెళ్లే వేళ, సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో కోతులు రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నాయి. ఇళ్ల ముందు ఆడుకుంటున్న చిన్నారులపై, నడుచుకుంటూ వెళ్తున్న మహిళలపై, వృద్ధులపై దూకుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. కొంతమంది భయంతో ఇళ్ల తలుపులు కూడా తెరవలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కోతుల సమస్యపై ఎన్నోసార్లు అధికారులకు వినతిపత్రాలు







అందజేసినా, పలుమార్లు పత్రికలో వార్తలు ప్రచురించిన పరిస్థితిలో మార్పు కనిపించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశంలో సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉండగా, సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఎన్నికల సమయంలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మరచిపోయారని గ్రామస్థులు అంటున్నారు. “ఓట్లు అడిగేటప్పుడు గుర్తొచ్చిన గ్రామం... ఇప్పుడు ఎందుకు కనిపించడం లేదు?” అంటూ ప్రశ్నిస్తున్నారు. “ఇంకా ఎంతమంది చిన్నారులు గాయపడితే అధికారులు స్పందిస్తారు? మరొక ప్రాణాపాయం జరిగితేనే చర్యలు తీసుకుంటారా?” అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నిత్యం నెలకొంటున్న ఈ భయానక పరిస్థితి కారణంగా చిన్నారులను ఒంటరిగా బయటకు పంపేందుకు తల్లిదండ్రులు సాహసం చేయడం లేదు. వృద్ధులు అత్యవసర పనులకే బయటకు రావాల్సి వస్తోంది. మహిళలు కూడా ఉదయం, సాయంత్రం వేళల్లో ఒంటరిగా వెళ్లేందుకు వెనుకంజ వేస్తున్నారు. గ్రామంలో సాధారణ జీవనం కూడా ఇబ్బందికరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కోతులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కోతులను అటవీ ప్రాంతాలకు తరలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. మరో ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రజల ఆందోళన మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

**“నా కుమార్తె ప్రాణాలతో బయటపడింది... ఇక మరెవరికీ ఈ పరిస్థితి రావొద్దు”**

“నా కుమార్తె పడిదల వర్షిత పాఠశాలకు వెళ్తుండగా కోతుల గుంపు ఒక్కసారిగా దాడి చేసింది. స్థానికులు సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయినప్పటికీ తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలో ఇలాంటి దాడులు తరచూ జరుగుతున్నా సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులను గ్రామం నుంచి తరలించి ప్రజలకు రక్షణ కల్పించాలి.”

**పడిదల విజేందర్ సింధూర, చిన్నారి తండ్రి**

# వరంగల్ యువకుడి అసాధారణ దేశభక్తి!

## నేతాజీ గౌరవం కోసం 13 వేల కిలోమీటర్ల ‘మహా బైక్ యాత్ర’...

పీపుల్స్‌డైరీ-వరంగల్ : దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి, బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను కదిలించిన మహోన్నత నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. అయితే, ఆయన మరణం వెనుక ఉన్న రహస్యాలు ఇప్పటికీ వీడలేదు. జపాన్‌లోని రేంకోజీ ఆలయంలో ఉన్న ఆయన అస్థికలను భారతదేశానికి తీసుకువచ్చి, ఆయన కుమార్తెకు అప్పగించాలనేది కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష. ఇదే డిమాండ్‌ను గుండెకు హత్తుకుని, దేశ ప్రజల్లో చైతన్యం నింపేందుకు వరంగల్‌కు చెందిన ఆడెపు కిశోర్ కుమార్ అనే దేశభక్తుడు అసాధారణమైన సాహస యాత్రకు శ్రీకారం చుట్టారు.

ఎలాంటి స్వార్థం లేకుండా, కేవలం సొంత ఖర్చులతో, వరంగల్ నేల నుంచి మొదలైన కిశోర్ బైక్ యాత్ర... కన్యాకుమారిని తాకి, అక్కడి నుంచి హిమగిరుల కాశ్మీర్ వరకు సాగింది. గురువారంతో ఆయన తన సుదీర్ఘ








ప్రయాణాన్ని ముగించుకుని స్వస్థలమైన వరంగల్‌కు చేరుకున్నారు.

**బజాజ్ ఫ్రీడమ్ సీఎన్జీ బైక్‌పై 13,000 కిలోమీటర్ల ప్రయాణం!**

నమ్మిన సిద్ధాంతం కోసం కిశోర్ ఎంచుకున్న మార్గం సామాన్యమైనది కాదు. కేవలం ఒక బజాజ్ ఫ్రీడమ్ సీఎన్జీ బైక్‌పై ఒంటరిగా ఆయన దాదాపు 13,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు. భారతదేశంలోని 20కి పైగా రాష్ట్రాల గుండా ఈ యాత్ర సాగింది.

ఈ ప్రయాణంలో ప్రకృతి ఆయనకు ఎన్నో సవాళ్లు విసిరింది. రాళ్లు పగిలే ఎండ తీవ్రత, తడిసిముద్దేసే వర్షాలు, రాత్రి వేళల్లో తీవ్రమైన చలి... వీటన్నింటినీ కిశోర్ తట్టుకున్నారు. దారిపొడవునా పార్కులు, షాపుల ముందు ఖాళీ స్థలాలు, కమ్యూనిటీ హాళ్లే ఆయనకు ఆశ్రయమిచ్చాయి. ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుంటూ, అలుపెరగని సూర్యుడిలా ఆయన ముందుకు సాగారు.

దారిపొడవునా ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను కలుసుకుంటూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన త్యాగాలను, ఆయన గొప్పతనాన్ని యువతకు, పాఠశాలల విద్యార్థులకు వివరించారు.

**కిశోర్ ఆకాంక్ష నెరవేరాలి!**

“నా స్వార్థం ఏమీ లేదు. నేతాజీ లాంటి మహానుభావుడికి దేశంలో సరైన గుర్తింపు రావాలి. కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుని జపాన్‌లో ఉన్న ఆయన అస్థికలను వెంటనే భారతదేశానికి తీసుకురావాలి. నేతాజీ స్ఫూర్తి , భావజాలం దేశభక్తి భావి తరాలకు చాటిచెపేలా ఆయనకు సంబంధించిన ప్రత్యేక మ్యూజియం, పాఠ్యాంశాల, స్మృతి వనాలు, ప్రతి రాష్ట్ర రాజధానులు, ముఖ్య నగరాలు, జిల్లా కేంద్రాల్లో. నెలకొల్పేలా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి ఆడెపు కిశోర్ అన్నారు.

# ఆర్థిక వ్యవస్థ దూకుడు...

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్ట్ టాక్స్: జూన్ 17 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.14.64శాతం వృద్ధితో రూ.5.21 లక్షల కోట్లకు చేరాయి.

**తయారీ, సేవా రంగాల్లో జోరు**

మాన్యుఫ్యాక్చరింగ్ పీఎంఐ : జూన్ 2026 లో హెచ్‌ఎస్బీసి ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పిఎమ్ఐ 54.2 గా నమోదైంది. వరుసగా 37వ నెలలోనూ ఇది 50 పాయింట్ల కంటే పైనే కొనసాగుతూ స్థిరమైన వృద్ధిని చాటుతోంది.

సర్వీసెస్ పీఎంఐ : సేవా రంగం ఇండెక్స్ మే నెలలో 59.8కి చేరింది. కొత్త క్లయింట్లు, ఎగుమతుల డిమాండ్ పెరగడంతో నవంబర్ 2025 తర్వాత ఇదే అత్యుత్తమ వృద్ధి.

**5 నెలల గరిష్టానికి పారిశ్రామిక ఉత్పత్తి**

భారత పారిశ్రామిక ఉత్పత్తి సూచీ మే నెలలో 5.1 శాతానికి చేరి ఐదు నెలల గరిష్టాన్ని తాకింది. విద్యుత్, గ్యాస్ సరఫరా రంగం 9.9శాతం వృద్ధి చెందింది.

మోటారు వాహనాల రంగం 14.5శాతం, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ రంగం 20.8శాతం చొప్పున భారీ గ్రోత్ సాధించాయి.

**ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై కేంద్రం భారీ వ్యయం**

దేశంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఏప్రిల్-మే 2026 లోనే రూ.2.51 లక్షల కోట్ల క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేసింది. రైల్వే భద్రత, సిగ్నలింగ్, కొత్త లైన్ల కోసం ఏప్రిల్-మే నెలల్లోనే ఏకంగా రూ.84,000 కోట్లకు పైగా ఖర్చు చేయడం గమనార్హం.

# సవాళ్ల లొల్లి...

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు.

**సవాల్ విసిరింది కాంగ్రెస్.. అరెస్ట్ చేసేది బీఆర్ఎస్‌నా?**

గురువారం ఉదయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ సహా పలువురు ముఖ్య నేతలు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. రాష్ట్ర అప్పులపై చర్చకు సవాల్ విసిరిన మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం కేటీఆర్ అక్కడే వేచి ఉండగా.. గురుకుల టెండర్ల అక్రమాలపై చర్చకు సిద్ధమైన హరీష్ రావు బృందం గన్‌పార్క్ వైపు బయలుదేరింది. అయితే తెలంగాణ భవన్ గేటు దాటకముందే పోలీసులు వారిని చుట్టుముట్టి అడ్డుకున్నారు. తెలంగాణ భవన్, గన్‌పార్క్, అమరవీరుల స్థూపం పరిసర ప్రాంతాలను పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. వందలాదిగా తరలివచ్చిన ఉభయ పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పారు. ఈక్రమంలోనే హరీష్ రావు కింద పడిపోయారు.

అయితే విషయం గుర్తించిన పోలీసులు వెంటనే ఆయన్ను పైకి లేపారు. ఆ తర్వాత హరీష్ రావుతో పాటు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లను బలవంతంగా పోలీస్ వాహనాల్లోకి ఎక్కించి స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగానే హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “మేము ఇక్కడికి వచ్చింది కొట్లాడటానికి కాదు.. చర్చించడానికి. గురుకుల టెండర్లలో జరిగిన అవకతవకలకు సంబంధించిన అన్ని డాక్యుమెంటరీ ఆధారాలను చేతిలో పట్టుకుని వస్తున్నాం. కాంగ్రెస్ మంత్రులే సవాల్ విసిరి, ఇప్పుడు మమ్మల్ని అడ్డుకోవడానికి పోలీసులను ప్రయోగించడం సిగ్గుచేటు” అని మండిపడ్డారు.

# గిదేంది ‘సర్’

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. అలాగే భూపాలపల్లి జిల్లా 2015 లో ఏర్పాటు కాగా భూపాలపల్లి జిల్లా 2002లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండేది. కానీ ఇప్పుడు రాష్ట్రం, జిల్లా ఏర్పాటు కావడం వల్ల ఎన్యూమరేషన్ ఫారంలో మొదటి స్థానంలో ఎలా నింపాలి. అనే సందేహంతో తికమక పడుతున్నారు. బి ఎల్ ఓ లు ప్రజలకు ఫారం నింపే విధానంలో అవగాహన కల్పించక పోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా చదువు రాని వారు, వృద్ధులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు..

**అధికారుల పర్యవేక్షణ లోపం బిఎల్ఓల నిర్లక్ష్యం కారణం**

ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ప్రాణం. ఆ హక్కును వినియోగించుకునే ప్రక్రియను ప్రజలకు సులభతరం చేయాల్సింది పోయి, క్లిష్టంగా మార్చడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం, ఎన్నికల అధికారులు వెంటనే గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి ఫారాన్ని అధికారులే నింపి ధృవీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే, నిరక్షరాస్యులు, వృద్ధులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**బీఎల్‌వోలకు అవగాహన లేక..**

చాలా మంది బీఎల్‌వోలకు సరైన అవగాహన లేకపోవడం ఇబ్బందులు తప్పడం లేదు. 2002 జాబితాలో పేరు లేకపోతే మా ఓటు పోతుందా..? వంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారు. పీడీఎఫ్ ఫైల్‌లో 2002 నాటి ఓటరు వివరాలు తెలుసుకోవడానికి చాలా సమయం పడుతుంది. చదువుకున్న వారు సైతం ఎన్యూమరేషన్ ఫారాలు భర్తీ చేయడానికి ఇతరుల సహాయం తీసుకుంటున్నారు. ఒక్కో బీఎల్‌వో 1,200 మంది ఓటర్ల ఫారాలు పంపిణీ చేసి తిరిగి కలెక్ట్ చేసుకోవాలి. సర్వర్ సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్యలు కారణంగా సర్ ప్రక్రియ జాప్యం అవుతుంది.

# టీచర్లు, సిబ్బందికి ‘భోజనం’

(మొదటి పేజీ తరువాయి)

ఇక నుంచి విద్యార్థులకు మాత్రమే కాకుండా స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో పిల్లలకు చదువు చెప్పే ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కూడా ఈ మధ్యాహ్న భోజన పథకంతోపాటు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న తెలంగాణ తొలి ఈ-కేబినెట్ భేటీలో విద్యా రంగానికి సంబంధించి ఈ చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. ఈ నిర్ణయంతో ఇప్పటినుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు.. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బంది అందరికీ ఫ్రీగా ఉదయం అల్పాహారం.. మధ్యాహ్న భోజనం అందించనున్నారు.

# వరంగల్‌లో పలు నిర్మాణాల కోసం కమిషనర్‌కు వినతిపత్రం

**వరంగల్, జూలై 2 (పీపుల్స్‌డైరీ) :** చరిత్రత్మకమైన వరంగల్ నగరంలోని నూతన ఇంటిగ్రెటెడ్ కలెక్టర్ కార్యాలయం భవనం ముందున్న విశాలమైన “కుడా“ స్థలంలో హరిత హోటల్, పబ్లిక్ పార్క్, ఆఫీసర్ క్లబ్, స్విమ్మింగ్ పూల్, సాహిత్య, సాంస్కృతిక కళా భవనం నిర్మించాలని కోరుతూ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ వరంగల్ వారు అందజేశారు. ఎంతో సంపద, శిల్పసంపద, సాహిత్యం, వాణిజ్యవ్యాపారంతో విరాజిల్లుతూ నూతన ఇంటిగ్రెటెడ్ కలెక్టర్ భవనం కల్గి యున్న వరంగల్ నగరంలో అందరికి అవసరమైన హరిత హోటల్, పబ్లిక్ పార్క్, స్విమ్మింగ్ పూల్, ఆఫీసర్స్ క్లబ్, సాహిత్య సంస్కృతిక కళా భవనం ఉండాలని నగర పౌరులు, మేధావులు, అందరు రాజకీయ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, మహిళా అధ్యక్షులు భారతి కూరాకుల, సహాయక కార్యదర్శి విజయ కుమారి, ముఖ్య సలహాదారు మతి సుగుణారెడ్డి తదితరులు ఉన్నారు.



# నిబంధనలు సామాన్యులకేనా?



(మొదటి పేజీ తరువాయి)

కనీస సౌకర్యం కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు నగరం లో చిన్న షాపుల వద్ద ఒక్కటి లేదా రెండు వాహనాలు నిలిపినా వెంటనే చలానాలు విధించే ట్రాఫిక్ పోలీసులు, నేషనల్ మార్ట్ ముందు రోడ్డంతా వాహనాలతో నిండిపోయినా చూసి చూడనట్లు వ్యవహ రిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. దీంతో “చట్టం అందరికీ సమానమా..? లేక కార్పొరేట్ సంస్థ లకు వేర్వేరు నిబంధనలా..?” అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలి గించే విధంగా రోడ్లపై పార్కింగ్ జరుగుతున్నా సంబం ధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు.!**

- నేషనల్ మార్ట్ కు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ నిబంధనలు పరిశీలించారా..?
- వినియోగదారులకు పార్కింగ్ లేకుండా వ్యాపారం నిర్వహించేందుకు ఎలా అనుమతించారు..?
- చిన్న వ్యాపారులపై ఒకలా, కార్పొరేట్ సంస్థలపై మరోలా చట్టం అమలవుతోందా..?
- ట్రాఫిక్ సమస్యకు బాధ్యులు ఎవరు..?

**అధికారులు స్పందించాల్సిందే..**

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, పార్కింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మార్ట్ మేనేజర్ ని సంప్రదించగా రోడ్డుపై వాహనాలు నిలిపితే మాల్ కు సంబంధం లేదని, తెలిపారు.



# ఇల్లందు ‘సహకార’ దోపిడీ..

- మత్తులో కక్కిన ‘కోటి’ నిజాలు...!
- రైతుల నోట్లో మట్టికొట్టి.. బడాబాబుల జేబులు నింపిన సహకార బంధం..!
- ఫోన్ బెదిరింపులకు వణికిపోయి.. పక్క మండలంలో మద్యం సిట్టింగ్ వేసిన ముగ్గురు అధికారులు.
- ‘నాకేం కాదు.. నన్ను కాపాడే దేవుడున్నాడు’ అంటూ అధికారి వీరంగం..
- ఆ దేవుడెవరు? ఆ బడాబాబేనా....?
- ‘పీపుల్స్ డైరీ’ సంచలన కథనంతో కదిలిన అవినీతి పుట్ట..
- విచారణకు రైతు సంఘాల డిమాండ్..!



వివరాలు : వచ్చే సంచికలో....

పీపుల్స్ డైరీ
వరంగల్
శుక్రవారం , 3 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 118


# ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి 20వ ప్రమాణ స్వీకారోత్సవం



**హసన్‌పర్తి, జులై 2 (పీపుల్స్ డైరీ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి 20వ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలోని ఓ ప్రముఖ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. లయన్ ఆరేపల్లి శాంతి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించి, సేవా కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.నూతన క్లబ్ అధ్యక్షునిగా లయన్ గోపరాజు యాదగిరి, కార్యదర్శిగా లయన్ పాపిశెట్టి శ్రీధర్, కోశాధికారిగా లయన్ చంకిలం చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.రీజన్ అడ్వైజర్ లయన్ పొట్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఈ ఏడాది క్లబ్ మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన మల్టిపుల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ, గత 19 ఏళ్లుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి జిల్లా, మల్టిపుల్, అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట సేవలతో గుర్తింపు పొందిందని కొనియాడారు. లయన్స్ ఇంటర్నేషనల్ నిర్దేశించిన ఎనిమిది గ్లోబల్ కాజ్‌ల పరిధిలో సేవా కా ర్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు .గ్రామాలు, వార్డులు, డివిజన్‌లను దత్తత తీసుకుని పేదలు, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిం చాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటాలని, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాలు, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. గత ఏడాది జిల్లాలో అన్ని క్లబ్‌లు విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లే, ఈ ఏడాది హసన్‌పర్తి క్లబ్ కూడా ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ అడ్వైజర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ పాము శ్రీనివాస్, రీజియన్ చైర్‌పర్సన్ లయన్ తాడూరి రేణుక, జోన్ చైర్‌పర్సన్ లయన్ నాగమల్ల సుధీర్, జిల్లా పీఆర్‌ఓ డాక్టర్ దీవి అజిత్ కుమార్, చెన్నూరి శ్రీనివాస్, తోట సంపత్, రాజేందర్, బొల్లి శ్రీను, శ్యాంసుందర్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కని కలిసి వినతిపత్రం అందచేసిన మధ్యాహ్న భోజనం వంట కార్మికులు

**ఏటూరు నాగారం జూలై 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గురువారం సీతక్కని కలిసి వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగినది. అందుకు మంత్రి కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. 2023–24 సంవత్సరానికి సంబంధించిన తొమ్మిది నెలల అల్పాహారం పెండింగ్ బిల్లులను, మరియు రూపాయలు 10,000 వేతనాల విషయము, మరియు కోడి గుడ్లు, నిత్యవసర వస్తువులు ప్రభుత్వం సరఫరా చేసే విధంగా, కార్మికులను కూడా కారణాలు లేకుండా తొలగించకుండా ఉండే విషయంలో కూడా, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి నా వంతుగా కృషి చేస్తాను అని తెలియజేసినారు, అందుకు అక్కడికి హాజరైన వంట కార్మికులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ



మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో కోడి గుడ్డ ధరలు రు, 7 నుండి రు, 8 వరకు లభిస్తున్న దృశ్య ప్రభుత్వం ఆరు మాత్రమే చెల్లిస్తా ఉంది కనుక రెండు రూపాయల నష్టం తోని మూడు కోడిగుడ్లు అందించడం సాధ్యం కాదు అని, అలాగే అతి తక్కువ మెనూ చార్జీలు ఇస్తూ రెండు కూరలు వండాలే నాణ్యమైన భోజనాలు అందించాలి అంటే కూడా సాధ్యం కాదు అని అన్నారు. సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోని శాసనసభ్యులను కలిసే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా గురువారం మంత్రిని సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సీరియస్‌గా ప్రయత్నించాలని పరిష్కరించని పక్షంలో ఆగస్టు 15వ తారీకు తర్వాత ఆంధోళనా కార్యక్రమాలు ఉధృతం చేయవలసిన అవసరం ఉంటుంది. అందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భారతి, జిల్లా ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల కార్మికులు మద్దిబోయిన భారతి, తులసి, సఫియా, అంకం పద్మ,సారమ్మ, శ్రీనివాస్, కమలక్క, లక్ష్మి, భాగ్య, స్వరూప, నీలమ్మ, సుమతి, సమ్మక్క, లింగమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్ రావు అరెస్టు ని ఖండించిన కాకుల మరి లక్ష్మణ్ బాబు

- **సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని చర్చలకు పిలిచి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మరి లక్ష్మణ్ బాబు**

**ఏటూరు నాగారం జూలై 2 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ అవినీతి బయటపడుతుందని మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని అరెస్టు చేయించిన కాంగ్రెస్ పార్టీ మంత్రులు. మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గని అరెస్టు చేయడం ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట. చర్చకు రమ్మని పిలిచి, పోలీసుల మాటున దాక్కున్న చేవలేని కాంగ్రెస్ దద్దమ్మలు. కాంగ్రెస్ నాయకులు అవినీతి చేయనప్పుడు. చర్చకు వస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులను అడ్డం పెట్టుకుని ఎందుకు అడ్డుకుని అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారు. అని లక్ష్మణ్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు సవాల్ విసిరి వెనకడుగు వేయడం.. మీ కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి, వైఫల్యానికి నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని ఎండగట్టడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, చర్చలకు వస్తే చేతకాని చేవలేని దద్దమ్మ లెక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి అవినీతికి నిదర్శనం అని తీవ్రంగా కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు మా మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు ఫోన్ చేసినా ఎత్తకుండా పిరికి పందల లెక్క చర్చలు జరగకుండా




పోలీసులను ఉసి గొలిపి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని అరెస్టు చేయటం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనం మా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో హరీష్ అన్నతో దమ్ముంటే చర్చకు సిద్ధం కావాలని కాకుల మరి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.

# ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం తమ అదృష్టం

- **మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా దేవులపల్లి విజయకుమార్ టౌన్ అధ్యక్షుడిగా రంజిత్ కుమార్**

**ఏటూరు నాగారం జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా దేవులపల్లి విజయకుమార్ టౌన్ అధ్యక్షుడిగా రంజిత్ కుమార్ లు ఎన్నిక అయినట్లు జిల్లా అధిష్టానం తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా శంకరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవులపల్లి విజయకుమార్ ను, టౌన్ అధ్యక్షుడిగా మండల కేంద్రంకు చెందిన వార్డు సభ్యుడు కె.రంజిత్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామ ప్రజలు వారి ఇరువురికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇరువురు కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకులు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తులుగా మంచి గుర్తింపు పొందారు. శంకరాజు పల్లి సర్పంచ్‌గా ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ అభివృద్ధికి విశేష



కృషి చేస్తున్నారు. వారి సేవా దృక్పథం, నిజాయితీ, పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మండల, టౌన్ అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా నాయకత్వానికి, మండల నాయకులకు, కార్యకర్తలకు మరియు తమను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. "పార్టీ బలోపేతమే తమ లక్ష్యంగా కార్యకర్తల ందరినీ కలుపుకొని ముందుకు సాగుతాము. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత



బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాము. ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని" వారు పేర్కొన్నారు. దేవులపల్లి విజయకుమార్ ఎన్నికతో మండల కాంగ్రెస్ పార్టీలో, మండల కేంద్రంలో రంజిత్ కుమార్ అధ్యక్ష ఎన్నికతో నూతన ఉత్సాహం నెలకొన్నదని, వారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# గోదుమకుంట టీపీఎస్ కృష్ణానగర్ కాలనీలో సర్ ఓటరు వెరిఫికేషన్ ఫారాల పంపిణీ

- **గోధుమకుంట గ్రామ మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్**

**మేడ్చల్ , జూలై 2 (పీపుల్స్ డైరీ ):** గోదుమకుంట గ్రామంలోని టీపీఎస్ కృష్ణానగర్ కాలనీలో భారత ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు వెరిఫికేషన్ ఫారాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలతో పాటు మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, టీపీఎస్ కాలనీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. వారు కాలనీ ప్రజలకు సర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించి, ప్రతి అర్హ ఓటరు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన ఫారాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాను ఖచ్చితంగా రూపొందించడంలో సహకరించాలని కోరారు.



# జిల్లా ద్వితీయ బహుమతి సాధించిన సుజాత విద్యానికేతన్ విద్యార్థి



**హసన్ పర్తి, జులై 2 (పీపుల్స్ డైరీ) :** హసన్‌పర్తిలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థి గాజుల సాయి చరణ్ (తండ్రి: రాజు) అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "పీస్ పోస్టర్ కాంటెస్ట్" డ్రాయింగ్ పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి ప్రతిభ చాటాడు.ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్ డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా గాజుల సాయి చరణ్ బహుమతిని అందుకున్నాడు.ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి



**భూపాలపల్లి జులై 03 పీపుల్స్ డైరీ :** ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు అతిక్రమిస్తే ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి మధుసూదన్ అన్నారు.. భూపాలపల్లి జిల్లాలో గురువారం ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, మేద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ,సాయి రత్న హాస్పిటల్ తనిఖీలు చేశారు ఈ ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ అనుమతులు ,కాలుష్య నియంత్రణ బోర్డు ధ్రువపత్రాలు ,బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు ,రోగులకు అందుబాటులో ఉండాల్సిన ధరల పట్టికలు ఇతర చట్టబద్ధ పత్రాలను పరిశీలించారు తనిఖీల సందర్భంగా ఆసుపత్రి యజమాన్యాలకు నిబంధనల ప్రకారం అన్ని ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులను సూచించారు. అల్ట్రాసౌండ్ మిషన్ లను రికార్డులను కేశిట్లను పరిశీలించారు ఆస్పత్రులలో నార్మల్ డెలివరీలకు ప్రయత్నం చేయాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ఇన్చార్జి డెమో శ్రీదేవి పాల్గొన్నారు..

# ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ పూజలు



**ఏటూరు నాగారం జూలై 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో బొడ్రాయి 14 వ వార్షికోత్సవ పూజలను వేదపడింతులు యల్లాప్రగడ రాధాకృష్ణశర్మ ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో బొడ్రాయి అమ్మవారికి పాలు, నీళ్లతో అభిషేకాలను భక్తులు పెద్ద ఎత్తు తరలివచ్చి నిర్వహించారు. 2012లో ఏటూరునాగారంలో బొడ్రాయి అమ్మవారిని ప్రతిష్టించారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది వార్షికోత్సవ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని బొడ్రాయి కమిటీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ తెలిపారు. అమ్మవారికి దూప దీప నైవేద్యాలు, కొబ్బరికాయలు కొట్టి బోనాలను సమర్పించారు. బెల్లం షాకతో అమ్మవారికి ఆరగింపు చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలు వారి ఇళ్ల నుంచి తెచ్చిన నీటిని బొడ్రాయికి అభిషేకం చేసి పాడిపంటలు సంవృద్ధిగా పండాలని, వర్షాలు కురవాలని వేడుకున్నారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెంద్యాల ప్రభాకర్, బచ్చు సతీష్, వేణుగోపాల్ లాహోటి, నూతి రమేష్, విజయ్, కూనూరు అశోక్, ఆనందం గ్రామస్తులు తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డబిల్‌పూర్ మల్కా చెరువు కట్టపై తుమ్మ చెట్లతో ప్రమాదకర పరిస్థితి

**మేడ్చల్, జూలై 2(పీపుల్స్ డైరీ) :** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ మాల్కా చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన తుమ్మ చెట్లు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రోడ్డుపైకి వంగి ఉన్న కొమ్మల కారణంగా రాకపోకలు సాఫీగా సాగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల కొమ్మలు దారిని



ఆక్రమించడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, రాత్రివేళ ప్రయాణించే వారు మరింత ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.వర్షాకాలంలో ఈ మార్గం మరింత ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. చీకటి, వర్షం, వంగిన కొమ్మల కారణంగా ప్రయాణం కష్టతరమవుతోందని, ప్రాణనష్టం జరిగితే తప్ప అధికారులు స్పందించడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, రోడ్డుపైకి వంగి ఉన్న తుమ్మ చెట్ల కొమ్మలను తొలగించి, చెరువు కట్టపై ప్రయాణించే ప్రజలకు భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బాలల సంక్షేమానికి సమన్వయంతో కృషి చేయాలి



**భూపాలపల్లి, జూలై 2 (పీపుల్స్‌డైరీ) :** భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి. జీవన్ కుమార్ జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యుడు మేరుగు సుభాష్, జిల్లా ప్రోహిబిషన్ అధికారి ముంజు రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జువైనల్ జస్టిస్ చట్టం అమలు, బాలల రక్షణ, పునరావాసం, వివిధ శాఖల సమన్వయం పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. జీవన్ కుమార్ మాట్లాడుతూ పిల్లల ఉత్తమ ప్రయోజనాలే ప్రతి నిర్ణయానికి ప్రాతిపదిక కావాలని జువైనల్ న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు

# నూతన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులకు రాఘవేందర్ గౌడ్ శుభాకాంక్షలు



**మేడ్చల్, జూలై 2 (పీపుల్స్ డైరీ):**టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని 16 డివిజన్లకు నూతనంగా నియమి తులైన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డివిజన్ అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేలా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి డివిజన్ అధ్యక్షుడు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని బూత్‌లలో ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదులో పాల్గొనేలా చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. నూతన నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అవుతు ందనే ఆశాభావాన్ని రాఘవేందర్ గౌడ్ వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ ఏజెంట్లకు అవగాహన సదస్సు



**హుజూరాబాద్, జూలై 2: (పీపుల్స్ డైరీ) :**కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు గురువారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఎస్ఐఆర్ ప్రోగ్రాం క్లస్టర్ ఇన్‌చార్జి దుబాసి బాబు 12, 13, 14, 24, 25వ వార్డులకు చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లకు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అనంతరం బూత్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన ఓటర్లను కలుసుకుని, ఎవరి ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ వంటి అంశాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని బూత్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సందమల్ల బాబు, కొత్తగట్టు చక్రపాణి, జంగ అనిల్ కుమార్, ముక్కా రఘుపతి, గాదె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలి

**తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు**



**ఎల్కతుర్తి జూలై 2 (పీపుల్స్ డైరీ ) :** కేంద్రం ఎరువులపై పెంచిన ధరలను తగ్గించాలని హనుమకొండ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసి యూరియా యాప్ ను తొలగించాలని పెరిగిన ధరలతో రైతంగంపై అధిక భారం పడి ఆర్థికంగా దిగజారిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనసు ఇవ్వాలని మండల పరిధిలోని వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలను అమ్మే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టేముక్కుల మనోహర్రావు, మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు ఇంజాల పోచయ్య,పిన్ రెడ్డి మోహన్ రెడ్డి, బోయినపల్లి స్వామి రావు,తదితరులు పాల్గొన్నారు.

# పేదలను రోడ్డుమీద పడేసిన వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

**నిరుపేదల పొట్ట కొట్టిన కేంద్ర ప్రభుత్వం**



**ఏటూరు నాగారం :** ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు ఉపాధి హామీ వ్యవస్థను బలహీనపరిచే. నీరుగార్చే. లేదా రద్దు చేసే ఏ ప్రయత్నం అయినా లక్షలాది గ్రామీణ కుటుంబాల జీవనోపాధిపైన మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పైన తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది. దశాబ్దాల పోరాటం ద్వారా కార్మికులు సాధించుకున్న చట్టబద్ధమైన ఉపాధి హామీ నుండి ప్రతి పాదిత ఎన్‌ఆర్ఈజీఏస్ స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావడం పేదల పట్ల బిజెపి సవతి తల్లి ప్రేమ చూపడమే అవుతుందని చిటమట రఘు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీలు ఆదివాసీలు ఉపాధి హామీ కూలీలకు భరోసా కలిగించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు డిమాండ్ చేశారు. తగిన బడ్జెట్ కేటాయింపులు. సకాలంలో వేతనాల చెల్లింపులు. పని అవకాశాల విస్తరణ ఆంక్షలను తొలగించడం ద్వారా ఎన్‌ఆర్ఈజీఏస్ ను బలోపేతం చేయడం బదులు గా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతూ వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతను చేస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్య పట్టారు. అందువల్ల వ్యవసాయ కూలీలు,కార్మికులు ఇతర ప్రజాస్వామ్య సంస్థలతో కలిసి మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక. కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటించడానికి గ్రామీణ భారత హక్కులను దేశ హక్కులను. జీవనోపాదులను కాపాడు కోవడానికి రైతులు. వ్యవసాయ కార్మికులు. రైతులు. కార్మికులు ఐక్యతతో పోరాటం చేయవలసిన పరిస్థితి ఆసన్నమైందని చిటమట రఘు ప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గీకుడు భాగ్య ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్ పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి వార్డు నెంబర్ ముమ్మనేని రమేష్, కుక్కల రాములు, చిక్కుల మానస, ఏం పెల్లి రమాదేవి, ఉదయ సునారి కాని శ్రీను, సూడిది సమ్మయ్య, సుదర్శన్ ముద్రబోయిన ఎల్లయ్య, పాల్ తీయ మోహన్ తరులు పాల్గొన్నారు.

# దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత్‌కు టైటిల్

- భారత జట్టులో మెరిసిన పూడూరు యువకుడు ఇటబోయిన గోపాల్ యాదవ్




**మేడ్చల్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** నేపాల్ రాజధాని ఖాట్మండులో జూన్ 27 నుంచి నిర్వహించిన తొలి ప్రతిష్ఠాత్మక దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్‌లో ఆతిథ్య నేపాల్ జట్టును ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు సెమీఫైనల్లో శ్రీలంకపై విజయం సాధించిన భారత జట్టు, ఫైనల్‌లోనూ ఆధిపత్యం చాటుతూ దక్షిణాసియా విజేతగా నిలిచింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ.1 లక్ష నగదు బహుమతితో పాటు ప్రతి క్రీడాకారుడికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ విజేత భారత జట్టులో మేడ్చల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు ఇటబోయిన గోపాల్ యాదవ్ సభ్యుడిగా ఉండటం పట్ల గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గోపాల్ యాదవ్ సాధించిన ఈ ఘనత పూడూరు గ్రామానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని గ్రామస్తులు, క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ యాదవ్‌కు స్నేహితులు, గ్రామ పెద్దలు, క్రీడా అభిమానులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా గోపాల్ యాదవ్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని భారతదేశానికి, తెలంగాణకు మరెన్నో విజయాలు అందించాలని, తన క్రీడా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షించారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి

- డ్రైనేజీ కోసం తవ్విన రోడ్డు.. ఏడాదిగా నరకయాతన
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు



**మేడ్చల్, జూలై 2 (పీపుల్స్ డైరీ):** సెంట్రల్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం తవ్విన రహదారిని ఏడాది గడిచినా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలకు, రైల్వే స్టేషన్‌కు, పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రధాన రహదారి ప్రస్తుతం భారీ గుంతలు, బురదతో ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ ఎమ్మార్వో కార్యాలయం, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రభుత్వ గ్రంథాలయం, రైల్వే స్టేషన్‌తో పాటు సమీప గ్రామాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ప్రయాణిస్తున్నారు. అయితే డ్రైనేజీ పనుల కోసం తవ్విన అనంతరం రోడ్డును పునరుద్ధరించకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారుతోంది. దీంతో ద్విచక్ర వాహన దారులు జారి పడుతూ గాయాల పాలవుతుండగా, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలు కూడా తీవ్రంగా ఇబ్బం దికరంగా మారాయి. స్థానికులు పలుమార్లు సంబం ధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమ వుతోందని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జాడి రాంబాబు నియామకం

- కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినా జాడి రాంబాబు



**ఏటూరు నాగారం జూలై 2 (పీపుల్స్ డైరీ) :** గురువారం ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారికి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, నా నియామకానికి అండగా నిలిచి, ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు గౌరవ దనసరి అనసూయ సీతక్కకి, నా నియామకం కోసం కృషి చేసినా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ కి, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణికి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ కీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న గారికీ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ కీ, నా అధ్యక్ష పదవికి సాకరించిన ప్రస్తుత కొనసాగుతున్న మండల అధ్యక్షులు ఎండీ, అఫ్సర్ పాషా గారికీ, అలాగే నా నియామకానికి కృషి చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులకు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకునా నాయకులకు , యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులకు నాయకులకు , కన్నాయిగూడేం మండల సీనియర్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, సర్పంచులకు, ఉపసర్పంచులకు, సోషల్ మీడియా వారియర్స్ కు గ్రామ పార్టీ కార్యకర్తలకు, మహిళ నాయకురాళ్లకు నాపై ప్రేమాభిమానాలు చూపిన ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యునికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే మీరు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, నిత్యం ప్రజల్లో ఉంటూ అధిష్టాన మాట ప్రకారం కట్టుబడి పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసి,ప్రజా సంక్షేమానికి, కన్నాయిగూడెం మండల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తనని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు

# వంగరలో "ఎమ్మార్పీఎస్ "గో" టు "విలేజ్" సమావేశం

**హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ**



**భీమదేవరపల్లి జూలై 02: (భీమదేవరపల్లి ) :** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 'గో టు విలేజ్' మాదిగ ప్రజల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ, మాదిగ ఉపకులాల ప్రజలు విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు, వివిధ ఆర్థిక,సామాజిక కారణాల వల్ల చదువుకు దూరమైన వారిని గుర్తించి, వారిని తిరిగి బడిబాట పట్టించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం:ఈ నెల జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వంగర గ్రామంలో దళిత వాడల్లో ఎమ్మార్పీఎస్ నీలి-పసుపు జెండాలను ఘనంగా ఆవిష్కరించి, పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకోవా లని ఆయన శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వంగర మాజీ సర్పంచ్ కండె రమేష్, కండె సంజీవ్, మాజీ వార్డ్ నెంబర్ గజ్జల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జల, ఆశయ్య,మల్లమారి జంపయ్య, గజ్జల ఐలయ్య, గజ్జల కుమారస్వామి, గజ్జల కృపాకర్, గజ్జల రాజయ్య, గజ్జల వీరస్వామి, కదారి స్టీవెన్, యువకులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారాన్ని అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- **తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న ఆహార కల్తీని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తీవ్రంగా విమర్శించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ ముఠాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పండుగల సమయంలో మాత్రమే జరిగే కల్తీ, నేడు ఉదయం తాగే పాల నుండి రాత్రి తినే అన్నం వరకు.. పిల్లలు తినే చాక్లెట్లు, ఇంట్లో వాడే నెయ్యి, నూనెలు, పప్పులు, హోటళ్లలో వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్, మసాలాల వరకు ప్రతి దాంట్లోనూ విస్తరించిందన్నారు . టన్నుల కొద్దీ నకిలీ పదార్థాలు పట్టుబడుతున్నా మార్కెట్లో కల్తీ ప్రవాహం తగ్గకపోవడం ఆందోళనకరమన్నారు. గతంలో పాలల్లో నీళ్లు, మిరపపొడిలో ఇటుకపొడి కలపడం లాంటి చిన్న మోసాలు ఉండేవి. కానీ నేడు ప్రముఖ బ్రాండ్ల పేర్లను వాడుకుంటూ, గడువు ముగిసిన ఉత్పత్తులకు కొత్త లేబుళ్లు అంటిస్తూ, కుళ్లిపోయిన ముడి పదార్థాలకు రసాయనాలు కలిపి రంగురంగుల ప్యాకెట్లలో భారీ నెట్‌వర్క్‌తో మార్కెట్లోకి వదులుతున్నారన్నారు. హోటళ్లు,రెస్టారెంట్లు, బేకరీలు, బార్ అండ్ రెస్టారెంట్లు, చివరకు సూపర్ మార్కెట్లలో సైతం నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నారు. ఈ కల్తీ ఆహారం తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరిగి, ఉన్న ఆస్తులు అమ్ముకొని, చివరకు ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేసి కొన్ని హోటళ్లు, బేకరీలను సీజ్ చేస్తున్నప్పటికీ, కొద్ది రోజుల్లోనే అవి మళ్లీ యథేచ్ఛగా తెరుచుకుంటున్నాయి. సీజ్ చేసిన వాటిని శాశ్వతంగా మూసివేసి, నిర్వాహకులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. కల్తీని అరికట్టడానికి తగిన సంఖ్యలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను, సిబ్బందిని వెంటనే రిక్రూట్ చేయాలి. ప్రజల ప్రాణాలతో ఆడుకునే కల్తీ ముఠాలపై కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, కఠినమైన క్రిమినల్



కేసులు నమోదు చేయాలి. మార్కెట్లో లభించే నిత్యావసర వస్తువులు, ప్యాకింగ్ తేదీలు, నాణ్యతపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడు నిరంతర నిఘా ఉంచాలి. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి కల్తీని అరికట్టకపోతే ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, ప్రజా ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు.

# నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి

**మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**హుజూరాబాద్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :**హుజూరాబాద్ పట్టణంలోని నిరుపేద అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని హుజూరాబాద్ డివిజన్ మస్జిద్--ఈద్గా--కబ్రిస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం నిరుపేదలు కొన్ని సంవత్సరాల క్రితమే దరఖాస్తు చేసుకున్నారని, ఇటీవల అధికారులు మరోసారి దరఖాస్తులు స్వీకరించి అర్హుల వివరాలను పరిశీలించారని తెలిపారు. స్థలం, సొంత ఇల్లు లేని అర్హులను గుర్తించి తుది జాబితా సిద్ధం చేసినప్పటికీ, నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఇళ్లను కేటాయించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయి చాలా కాలం గడిచిందని, అయినప్పటికీ కేటాయింపులు లేకపోవడంతో కొన్ని ఇళ్లలో తలుపులు, కిటికీలు వంటి సామగ్రి దొంగతనాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇళ్లను కేటాయించాలని కోరారు. అలాగే, కేటాయిం పుల్లో పారదర్శకత కోసం ప్రతి డబుల్ బెడ్‌రూమ్ ఇంటికి సీరియల్ నంబర్ కేటాయించి, లబ్ధిదారుల వివరాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. ప్రస్తుతం అర్హులైన నిరుపేదలు ప్రతిరోజూ కాలనీలకు వెళ్లి తమకు ఎప్పుడు ఇళ్లు కేటాయిస్తారో అని ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన నిరుపేద కుటుంబాలకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని స్పందించి నిరుపేదలకు న్యాయం చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

- **రాయితీపై పత్తి, కంది విత్తనాల పంపిణీ..**
- **మండల వ్యవసాయ అధికారి-వేల్పుల పూజ**

**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూలై 2 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ రైతు వేదికలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై కంది, పత్తి విత్తనాలను పంపిణీ చేసింది. మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ మాట్లాడుతూ హుస్నాబాద్ మండల రైతులకు రాయితీపై కంది, పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంది విత్తనాల కిలో ధర రూ.130 కాగా, ప్రభుత్వ సబ్సిడీతో రైతులు కేవలం రూ.100 మాత్రమే చెల్లించి పొందవచ్చని పేర్కొన్నారు. అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుకు అనువైన నూజివీడు సీడ్స్‌కు చెందిన 'అర్మిత' రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయాలంటే ఎకరాకు ఆరు ప్యాకెట్ల విత్తనాలు అవసరమవుతాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని రైతులకు సూచించారు. సబ్సిడీ విత్తనాలు కావాలనుకునే రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంబంధిత క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈవోలు) సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్న రాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించి మెరుగైన దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలను పాటించి పంటల సాగులో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జి. వెంకటశివరాం, కె. విజయ్, రైతులు గుర్రాల సంజీవరెడ్డి, గంగం సుధాకర్ రెడ్డి, ఓరుగంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు నిర్మాణంకు మరియు ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరు

- **జిమ్ సెంటర్ కు రూ.5 లక్షలు మరియు బీటీ రోడ్డుకు రూ.3.49 కోట్లతో నిర్మాణం పనులు పూర్తి**
- **మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు**
- **గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడారి సుధీర్ కుమార్**



**ఎల్కతుర్తి జులై 2 ( పీపుల్స్ డైరీ ) :** మండలంలోని దామెర గ్రామం నుంచి భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం వరకు రూ. 3.49 కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు రూ. 5 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ సెంటర్ పూర్తయ్యాయి అని అన్నారు. దామెర కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కడారి సుధీర్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై పనులు వేగంగా పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన అనంతరం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన పనులకు నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. దామెర కొత్తపల్లి బీటీ రోడ్డు పూర్తికావడంతో స్థానిక ప్రజల రాకపోకలు సులభతరమయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు మరియు అనేక సంక్షేమ పథకాల ఫలాలు కూడా గ్రామ ప్రజలకు అందుతున్నాయని చెప్పారు. గ్రామంలో ఉన్న మిగిలిన సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ ప్రజల తరఫున వార్డు సభ్యులు కడారి రమేష్ సాతూరి కుమార్ స్వామి రొడ్డ మౌనిక చిట్యాల సుస్మిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సోమారం, బూడిదపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నేతల పర్యటన

- **సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డికి ఘన సన్మానం**
- **సర్పంచ్ కందుల అనిత-అంజి**

**సైదాపూర్ జూలై 2 (పీపుల్స్ డైరీ):** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి కోరారు. గురువారం ఆయన పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ తో కలిసి సైదాపూర్ మండల పరిధిలోని సోమారం, బూడిదపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండాల్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ఓట్లు గల్లంతు కాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా, కొత్తగా అర్హత సాధించిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా చేర్చాలని కోరారు. అనంతరం సోమారం గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కొండాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల అనిత-అంజి, ఉప సర్పంచ్ వీరగోని సదానందం, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి వృద్ధురాలి దారుణ హత్య.



**కోహెడ జూలై 02 (పీపుల్స్ డైరీ):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని పోరెడ్డిపల్లి గ్రామంలో(అప్పిస కాలనీ) బుధవారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న అప్పిస బుచ్చవ్వ (70)ను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి, ఆమె వద్దనున్న బంగారం, వెండి ఆభరణాల ను దోచుకెళ్లినట్లుగ్రామస్థులు తెలిపారు. సమాచారం అందుకున్న కోహెడ ఎస్ఐ పుల్ల అభిలాశ్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘట నా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆర్టీసీ బస్సు ప్రారంభించిన సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్

**మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు- హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు**



**సైదాపూర్ జూలై 2 ( పీపుల్స్ డైరీ) :**సైదాపూర్ మండల సర్వాయిపేట మీదుగా హుస్నాబాద్ కు హుజురాబాద్ డిపోకు చెందిన టిఎస్ఆర్టిసి బస్సు పెద్ద కొంతకాలం నుండి సర్వాయిపేట వయా హుస్నాబాద్ కు ప్రయాణికుల సౌకర్యార్థం హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి కృషితో టి ఎస్ ఆర్ టి సి బస్సుని పునరుద్ధరణ ప్రారంభించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపి ఈరోజు సర్వాయిపేట గ్రామ సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్ బస్సును ప్రారంభించిన కార్యక్రమంలో గ్రామస్తుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ వార్డు సభ్యులు భోగం వెంకటయ్య సీనియర్ నాయకులు కచ్చు రవీందర్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ పాఠశాలకు పోర్టబుల్ సౌండ్ సిస్టం వితరణ



**వీణవంక జులై 03( పీపుల్స్ డైరీ) :** మండలం లోని వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2009 నుండి 2023 వరకు 14 సంవత్సరాల పాటు పనిచేసి బదిలీపై జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ జమ్మికుంటకు వెళ్లిన మ్యాకమల్ల శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ టీచర్ గా తను పనిచేసిన పూర్వ పాఠశాలకు 12000 రూపాయల విలువైన పోర్టబుల్ సౌండ్ సిస్టం ను అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. సౌండ్ సిస్టం ను జిల్లా విద్యాధికారి ఎన్ ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డికి అందించారు. గణిత ఉపాధ్యాయునిగా బోధనతో పాటు ఎన్ సి సి ఆఫీసర్ గా ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉన్న సమయంలో అట్టి బాధ్యతలను కూడా నిర్వర్తించినట్లు హెచ్‌ఎం తెలుపగా జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించి అభినందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల విజయ్ కుమార్ మాట్లాడుతూ. గతంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన విద్యార్థుల కోసం విరాళాలు సేకరించి వారి పేరున ఫిక్స్డ్ డిపాజిట్ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారని వారు తెలిపారు. ఎన్సిసి ఆఫీసర్ గా విద్యార్థుల్లో క్రమశిక్షణ,దేశభక్తిని పెంపొందించడంతోపాటు సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసి విద్యార్థుల్లో సామాజిక స్పృహ చైతన్యాన్ని, సేవా భావాన్ని పెంపొందించేందుకై అహర్నిశలు కృషి చేశారని వారు ప్రశంసించారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# సార్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



**వీణవంక, జూలై 03( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని 105వ పోలింగ్ బూత్‌లో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్ ) కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారి ( బి ఎల్ వో ) పద్మతో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు సవరణల ప్రక్రియ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఆయన తెలిపారు. బూత్ స్థాయిలో ఎన్నికల అధికారులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ పద్మతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హుల ఓట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించొద్దు

- కొత్త ఓటర్లందరినీ జాబితాలో చేర్చాలి
- ఎక్లాస్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకుల ఓటరు జాబితా సవరణ పర్యవేక్షణ



**సైదాపూర్ జూలై 2 ( పీపుల్స్ డైరీ ) :** ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటును ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించరాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా గురువారం సైదాపూర్ మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో ఆయన సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను వారు స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం కొండాల్ రెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ.. వయసు నిండి కొత్తగా ఓటు హక్కు పొందేందుకు అర్హత సాధించిన యువతీయువకులందరి పేర్లను తప్పనిసరిగా జాబితాలో చేర్చాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, దాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అర్హుల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రఘు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చోట మీయా, సైదాపూర్ ప్యాక్స్ పర్సన్ ఇన్చార్జి ఛైర్మన్ తిరుపతి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి రవి, దస్తగిరి, సంపత్, అశోక్, రాజు, సురేష్, కిష్టయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు రూ.1.13 లక్షల కోట్ల బకాయిలు చెల్లించాలి: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజూరాబాద్, జూలై 2, (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర రైతులతో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, రైతులకు రావాల్సిన రూ.1.13 లక్షల కోట్ల బకాయిలను చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదు" అనే సామెతను ప్రస్తావిస్తూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం వల్ల తెలంగాణ రైతాంగం తీవ్ర నిరాశకు గురైందని అన్నారు. రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను ఆయన ఈ విధంగా వివరించారు: మూడు విడతల రైతుబంధు బకాయిలు -- రూ.30,000 కోట్లు కౌలు రైతులకు రైతుబంధు హామీ -- రూ.22,500 కోట్లు రుణమాఫీ బకాయిలు -- రూ.29,500 కోట్లు రైతు కూలీలకు వార్షిక ఆర్థిక సాయం -- రూ.15,000 కోట్లు అన్ని పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ -- రూ.16,000 కోట్లు మొత్తంగా రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.1.13 లక్షల కోట్లకు చేరాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముందుగా ఈ బకాయిలన్నింటినీ రైతుల ఖాతాల్లో జమ చేసి, ఆ తర్వాత విజయోత్సవాలు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తెలంగాణ రైతాంగం గమనిస్తోందన్నారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పెంబర్తి హత్యాయత్నం, అగ్నిప్రమాదం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



**హసన్‌పర్తి, జూలై 2 : (పీపుల్స్ డైరీ) :** ప్రేమ వివాహం చేసుకున్న యువ దంపతులపై కక్ష పెంచుకుని హత్యాయత్నానికి పాల్పడి, వారి ఇంటికి నిప్పంటించిన కేసులో ఇద్దరు నిందితులను హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలో, ఎస్ఐ డి. దేవేందర్ మరియు సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన నిందితులు గాదె ఇజిక్యపాల్ (19), గుండ్ల సింగారం గ్రామం, హనుమకొండ జిల్లా, మరియు గుగులోతు మనోజ్ నాయక్ (18), పూరి తండా, కంబలపల్లి, మహబూబాబాద్ జిల్లా వాసులు. పోలీసుల విచారణలో నిందితులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి, జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. నేరానికి ఉపయోగించిన పల్సర్ మోటార్‌సైకిల్‌ను అనంతసాగర్ గ్రామంలోని ఓ కిరాణా దుకాణం వద్ద నుంచి దొంగిలించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక తల్వార్, ఒక కొడవలి, ఒక కర్ర దుడ్డు, ఒక రియల్‌మీ స్మార్ట్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, పెంబర్తి గ్రామానికి చెందిన సొరమ్ విష్ణువర్ధన్, గుండ్ల సింగారం గ్రామానికి చెందిన కరిష్మాతో జూన్ 24న ప్రేమ వివాహం చేసుకున్నారు. దీనిపై కక్ష పెంచుకున్న యువతి కుటుంబ సభ్యులు, వారి అనుచరులు జూన్ 25 రాత్రి బాధితుల ఇంటికి వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డారు. అనంతరం జూన్ 26 తెల్లవారుజామున ఇంటి తలుపులు, కిటికీలపై డీజిల్ పోసి నిప్పంటించారు. ఇంట్లో నిద్రిస్తున్న బాధితులు అప్రమత్తమై బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనలో సుమారు రూ.1 లక్ష మేర ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై దొంగతనాలు, హింసాత్మక ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హసన్‌పర్తి పోలీసులు హెచ్చరించారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ డి. దేవేందర్, ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు వెంకట్, తిరుపతి, రైటర్లు సుమన్, మహేందర్, అశోక్, సురేష్‌లను ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ప్రత్యేకంగా అభినందించారు.

# జమ్మికుంట నూతన తహసీల్దార్‌కు జర్నలిస్టుల మర్యాదపూర్వక అభినందనలు



**జమ్మికుంట, జూలై 2:పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గడ్డం సుధాకర్‌ను స్థానిక జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, జమ్మికుంట ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జర్నలిస్టులు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశంలో జమ్మికుంట ప్రాంత అభివృద్ధి, రెవెన్యూ సేవల సత్వర అందుబాటు, భూ సమస్యల పరిష్కారం, ధరణి సంబంధిత అంశాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి పలు అంశాలపై చర్చ జరిగింది. ప్రజలకు ఇ బ్బందులు తలెత్తకుండా పా రదర్శకమైన పాలన అందించేందుకు తాను కట్టుబడి ఉన్నానని తహసీల్దార్ గడ్డం సుధాకర్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ముఖ్యంగా రైతులు, పేదలు, వృద్ధులు, ప్రభుత్వ సేవల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే రెవెన్యూ శాఖ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించే అధికారులకు ఎల్లప్పుడూ మీడియా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ అభివృద్ధికి తమవంతు బాధ్యత నిర్వర్తిస్తున్నారని, ప్రజల ప్రయోజనాల కోసం అధికారులు, మీడియా పరస్పర సహకారంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్, ఎంఎ రషీద్, దాట్ల శ్రీనివాస్, కొంగల కుమార్, జి. అఖిల్ వంశీ, తిప్పారపు రవీ, కుమార్ తదితర జర్నలిస్టులు పాల్గొని నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మున్నూరు కాపు జర్నలిస్టుల నాయకులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆహ్వానం

- భువనగిరి రాజ్యాధికార సమరభేరికి హాజరుకావాలి
- జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్.



**జమ్మికుంట, జులై 02 :పీపుల్స్ డైరీ :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ అధికారంలో జనాభాకు తగిన వాటా కల్పించాలనే లక్ష్యంతో జులై 5న భువనగిరిలో నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" సభకు హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్, పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూసీ శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా నాయకుడు పంతాటి రవీందర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి సభకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలే అధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ రాజకీయ అధికారం, కీలక పదవులు, విధాన నిర్ణయాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఏర్పడటానికి ఈ వర్గాల ఓట్లే కీలకమైనప్పటికీ, అధికారంలో మాత్రం వారికి తగిన స్థానం దక్కడం లేదని పేర్కొన్నారు. "ఓట్లు మావి -- సీట్లు మరొకరివి" అనే పరిస్థితికి ముగింపు పలికి, జనాభాకు అనుగుణంగా రాజకీయ అధికారంలో వాటా సాధించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సామాజిక న్యాయం అనేది కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కూడా ఉండాలని అన్నారు. రాజ్యాధికారం లేకుండా బహుజన వర్గాల సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని, అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలన్నీ ఐక్యంగా ముందుకు వచ్చి తమ రాజకీయ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. భువనగిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభ బహుజన రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవాలని, ఈ సభ ద్వారా రాజకీయ చైతన్యానికి కొత్త దిశ ఏర్పడాలని ఆకాంక్షించారు. జులై 5న జరిగే సభను భారీ ఎత్తున విజయవంతం చేసి, బహు జన రాజ్యాధికార సాధనకు నాంది పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యా ధికార పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్‌తో పాటు నాయకులు నేదురు కుమారస్వామి, ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోల్సాని సురేష్ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న...

## స్థానిక శాసన సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ..



**జమ్మికుంట. జులై 02పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణ పరిధిలో పోల్సాని సమ్మారావు కుమారుడు సురేష్ ఇటీవల మృతిచెందిగా వారి దశ దినకర్మ కార్యక్రమంకు స్థానిక శాసన సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కోలుగురి సురేష్,చింతల శ్రీనివాస్,బొద్దుల రవీందర్, వెంకటేష్, భాస్కర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సమరభేరికి ఎమ్మెల్యేకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆహ్వానం



**కరీంనగర్. జులై 02 పీపుల్స్ డైరీ :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కలిపి తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ, రాజకీయ అధికారం మాత్రం అగ్రవర్ణాల చేతుల్లోనే కేంద్రీకృతమైందని, ఈ అసమానతను ప్రశ్నిస్తూ జులై 05న భువనగిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభకు హాజరుకావాలని కరీంనగర్ జిల్లా మనకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఖిల్ పాషా గారు పార్టీ నాయకులతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ, "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓట్లతో ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. కానీ అధికార పదవులు, విధాన నిర్ణయాలు, పాలనా వ్యవస్థలో మాత్రం వారికి తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదు. ఓట్లు మావి... సీట్లు మరొకరివి అనే రాజకీయానికి ఇక ముగింపు పలకాలి. జనాభాకు తగ్గట్టుగా అధికారంలో వాటా దక్కాలన్నదే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం" అని అన్నారు. "సామాజిక న్యాయం అంటే కేవలం సంక్షేమ పథకాలు కాదు... రాజకీయ అధికారం కూడా కావాలి. రాజ్యాధికారం లేకుండా బహుజన వర్గాల అభివృద్ధి అసాధ్యం. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా ఒక్క వేదికపైకి వచ్చి తమ రాజకీయ హక్కును సాధించుకోవాల్సిన సమయం వచ్చింది" అని పిలుపునిచ్చారు. జులై 05న భువనగిరిలో జరిగే రాజ్యాధికార సమరభేరి సభను చారిత్రాత్మక విజయంగా నిలబెట్టి, బహుజన రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా నాయకులు మహబూబ్ అలీ, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు శివరాత్రి మోహన్, కొత్తపల్లి మండల అధ్యక్షులు ఓర్సు రాజు, నాయకులు దారంగుల గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాధ్యం మత్తులో విధులు నిర్వహించాడా..?

## వైద్యుడిపై డీసీహెచ్ విచారణ



**హుజురాబాద్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో విధుల సమయంలో మద్యం సేవించి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రేడియాలజీ వైద్యుడు డాక్టర్ రమేష్‌కు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్) డాక్టర్ కృష్ణప్రసాద్ గురువారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. బుధవారం వెలుగులోకి వచ్చిన ఘటనపై స్పందించిన డీసీహెచ్ డాక్టర్ కృష్ణప్రసాద్ గురువారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. గత సోమవారం రాత్రి విధుల్లో ఉన్న డాక్టర్ రమేష్ మద్యం సేవించి ఉన్నారా లేదా అనే అంశంపై సుదీర్ఘంగా ఆరా తీశారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న నర్సింగ్ సిబ్బంది, ఇతర వైద్య సిబ్బందిని విచారించి వివరాలు సేకరించారు. అలాగే ఆ రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగుల వివరాలు, వారికి అందించిన వైద్య సేవలను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ రమేష్‌కు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. వైద్యుడి నుంచి సమాధానం అందిన అనంతరం పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడిన ఘటనలను ఏమాత్రం సహించబోమని, విచారణ నివేదిక ఆధారంగా సంబంధిత వైద్యుడిపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీసీహెచ్ డాక్టర్ కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు.

# 10న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

## ఏఐఎస్ఎఫ్, పిడిఎస్.యూ, ఏఐఎస్.బి, ఏఐఎఫ్.డిఎస్, ఎస్ఎఫ్ఐ



**మట్టెవాడ, జూలై 02 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ స్టేషన్ రోడ్ లోని బాపూజీ సెమినార్ హాలులో గురువారం వామపక్ష మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి శరత్, పిడిఎస్.యూ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, ఏఐఎస్.బి జిల్లా నాయకులు తాజ్, ఏఐఎఫ్.డిఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పైసా గణేష్, పిడిఎస్.యు జిల్లా జిల్లా నాయకుడు వంశీలు మాట్లాడుతూ రాష్ట్రంలో 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల కు కుదించాలనే ఆలోచనను మానుకోవాలి. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు అందించాలి. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి, అక్షయ పాత్ర, ఇస్కాన్, మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యావ్యాపారాన్ని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అదేవి ధంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ, లెక్చరర్స్ పోస్టుల ను భర్తీ చేయాలి. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి జి.ఓ నెం: 7,8,9లను రద్దు చేయాలి. ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభిం చి, నిధులు కేటాయించాలి. అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి అధునాతన భవనాలను నిర్మించాలి. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, బడి బస్సులు నడపాలి. ఉచిత బస్ పాసులు ఇవ్వాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. అంతేగాక ప్రతి పాఠశాలకు కరెంట్, ఇంటర్నెట్, త్రాగునీరు, వంట షెడ్లు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలి. విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. ఐసీసీ కమిటీలు నియమించాలి. విద్యాహక్కు చట్టం అమలు చేసి, పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలనీ వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వ హించాలి. కాంగ్రెస్ విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి, 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఉచిత లాప్ ట్యాపులు అందించాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలలో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు, యూనిఫామ్, నోట్బుక్ విక్రయ కేంద్రాలను మూసివేయాలి. ఎన్.ఈపి 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు వరప్రసాద్, రమేష్, ప్రశాంత్, సుకుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికై కృషి చేస్తా

### ఏకగ్రీవంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటకృష్ణ



**గోవిందరావుపేట, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ నాయకత్వ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని పాలడుగు వెంకట కృష్ణ అన్నారు, అంతేకాకుండా జిల్లా నాయకత్వం నాపై నమ్మకంతో రెండవసారి ఏకగ్రీవంగా గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎంపిక చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు, ఈ ఎంపిక చేసిన పిసిసి అధ్యక్షులకు బొమ్మ కంటే మహేందర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేగ కళ్యాణి, ములుగు నియోజకవర్గ మండల సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాలడుగు వెంకట కృష్ణ పేరుపేరునధన్యవాదాలు తెలిపారు తెలిపారు,

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**గోవిందరావుపేట, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నమోదు కేంద్ర నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి,పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం--2026 అమలు తీరును ములుగు రెవెన్యూ డివిజన్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో ఆమె మాట్లాడుతూ ఇంటింటి గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని, ఫారాలు నింపే సమయంలో ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. ఫారాలు నింపే ప్రక్రియలో ఎలాంటి తప్పులు, సమాచారం లోపాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్ కుమార్ ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## తాళ్లపూసపల్లి ఉన్నత పాఠశాలలో సామాజిక తనిఖీ

**కేసముద్రం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందు తున్న విద్యా సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన సూచనలు చేస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృంద సభ్యులు చింతల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు,కమిటీ మెంబర్లు, విశ్రాంత ఉపాధ్యాయులు, యువకులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యాసంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### జూలై 10న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి




**మహబూబాబాద్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు మునగాల మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి బస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్‌లు మాట్లాడుతూ... వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు, సకాలంలో పుస్తకాలు అందించాలని, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, యూనివర్సిటీలలో మెస్ బకాయిలు రద్దు చేయాలని, నర్సింగ్ విద్యార్థినులకు ఉచితంగా హాస్టల్ సౌకర్యం కల్పించాలని, ఇంజనీరింగ్ విద్యలో డొనేషన్స్ వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్లతో బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ బందులో ప్రభుత్వ ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలు కళాశాలలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ నిరోషా



**నెక్కొండ, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** మండలం అలంఖానిపేట గ్రామంలో ఈరోజు ఎస్సీ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రవణ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పనులకు సహకరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, దశలవారీగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చీకటి వెంకన్న, కోలా రజిత, మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య, ఇడంపాక ప్రకాశం, బీసీ సెల్ అధ్యక్షులు కోలా నరేష్, సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్, ఎడ్ల లచ్చిబాబు, సముద్రాల మల్లయ్య, యాకయ్య, చీకటి ఉప్పలయ్య, జల్లే యాకయ్య, కొమ్ముకోమురయ్య, చెన్ను శ్రీరాములు, దామోదర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జానంపేట తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించిన ఆర్‌జేడీ, డీఈఓ



**పినపాక, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని జానంపేట తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను గురువారం ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు. వారికి మండల విద్యాశాఖ అధికారిల కొమరం నాగయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, బోధన అభ్యాసన ప్రక్రియ, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, హాజరు శాతం, మౌలిక వసతులు, పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో వారి ప్రగతిని తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యే లక్ష్యంగా జరిగిన సమీక్షా సమావేశంలో ఆర్జేడీ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించడమేనని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులు, డిజిటల్ క్లాస్ రూమ్‌లను సద్వినియోగం చేసుకుంటూ విద్యా ర్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలని సూచించారు. మౌలిక వసతులపై డిఈఓ మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జానంపేట గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, సీఆర్‌పీలు, గ్రామ పెద్దలు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ఉద్యమకారుల గొంతును అణచలేవు!



**వరంగల్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారులకు హైదరాబాద్‌లోని ఉప్పల్ బగాయత్ ప్రాంతంలో 250 గజాల ఇంటి స్థలాలు కేటాయించాలని చేపట్టిన భూ పోరాటానికి టీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చిన నేపథ్యంలో, వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఉద్యమకారులను సమీకరించే ప్రయత్నం చేస్తున్న తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకుడు మడిపెల్లి సుశీల్ గౌడ్‌ను గురువారం తెల్లవారుజామున మట్టేవాడ పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి అదుపులోకి తీసుకోవడం తీవ్రంగా ఖండించదగ్గ చర్య అని ఉద్యమకారులు అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం లో పాల్గొనాలనుకునే తెలంగాణ ఉద్యమకారులను ఈ విధంగా ముందస్తు అరెస్టులు చేయడం వారి రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను అణచివేసేందుకు అక్రమ అరెస్టులను ఆయుధంగా ఉపయోగించడం ఎంతమాత్రం సమంజసం కాదు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందని ఉద్యమకారులు తెలిపారు.

## కేంద్ర విధానాలకు రేవంత్ ప్రభుత్వం పూనుకోవడం కాంగ్రెస్ జాతీయ విధానానికి వ్యతరేకం



**నల్లబెల్లి, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు, వ్యవసాయ కూలీల పేదరైతులకు నష్టం చేసే వీబీ గ్రామ్ జీ చట్టాలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో ఇండియా కూటమిని కలుపుకొని పోరాడుతుంటే కాంగ్రెస్ పార్టీ జాతీయ విధానానికి భిన్నంగా తెలంగాణ రాష్ట్ర రేవంత్ ప్రభుత్వం మాత్రం లేబర్ కోడ్లను యధావిధిగా అమలు చేస్తామని, విబి రాంజీ చట్టాన్ని కూడా అమలు చేస్తామని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించడాన్ని వ్యవసాయ కూలీలు హమాలీలు కార్మికులు, పేద రైతులు తీవ్రంగా వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బట్టు సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని ఇప్పటికే అనేక రాష్ట్రాలు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతుండగా ప్రజలకు అందవలసిన విద్య వైద్యానికి కేటాయింపులే కేటాయించకపోగా, ఇప్పుడు వి బి రామ్ జి చట్టాన్ని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం ఆర్థిక భారం పడుతుందని అనేకమంది నిపుణులు ఆర్థికవేత్తలు వామపక్షాలు ఇండియా కూటమి చెపుతున్నప్పటికీ మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 90: 10 శాతం ఉన్న ఆర్థిక కేటాయింపుల్లోనే జాప్యం చేస్తూ మూడు నెలలకు ఒకసారి ఉపాధి హామీ కూలీలకు డబ్బులు జమ చేస్తుండగా, ఇప్పుడు రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడే విధంగా ఉపాధి కూలీలకు వేతనాలు ఏ మేరకు అందుతాయో గమనించాలన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ నాయకులు పరికి కోర్నేల్ కడియాల క్రాంతి కుమార్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దిండు బాబు నాగెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో నూతన పండ్ల మార్కెట్ నిర్మాణం ప్రభుత్వం చేపట్టాలి!

### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, రైతు సంఘాల నాయకుల డిమాండ్

**మట్టెవాడ, జూలై 02 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని తెలంగాణ రైతు భవనంలో అబ్బనికుంట రైతు భవనంలో సంఘ రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన రైతు ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పండ్ల మార్కెట్ నిర్మాణం, రైతులకు ఉపయోగంగా ఉండేవిధంగా నిర్మించాలని రైతు సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రానికే రెండవ అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ లక్ష్మి పురం పండ్ల మార్కెట్ నాలుగు సంవత్సరాల క్రిందట కూలగొట్టి ఈరోజు వరకు పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం పండ్ల పంట పండించిన రైతులు పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని పరిస్థితిలో ఉంటున్నారన్నారు. అదేవిధంగా కొనుగోలు చేసే వ్యాపారస్తులు నగరంలో వారికి వీలైన చోట్ల షాపులను అద్దెలకు తీసుకొని నడుపుకుంటున్నారు, ఇప్పటికే 9 కోట్లు ఖర్చు పెట్టి మార్కెట్ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగక పోవడం దురదృష్టకరమని వారన్నారు. పండ్ల మార్కెట్ నిర్మాణం అనేది 20 నుంచి 30 ఎకరాల విస్తీర్ణంతో నిర్మించవలసిన అవసరం ఉంది ఈ మార్కెట్ కు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి అన్ని రకాల పండ్లు ఈ మార్కెటుకు దిగుమతి అవుతాయి అలాంటిది నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి లక్ష్మీపురం మార్కెట్ రిటైల్ గా అమ్ముకోవడానికి మాత్రమే ఈ మార్కెట్ పని చేస్తుంది. కానీ పూర్తిస్థాయి పండ్లను రైతులు తీసుకొచ్చినప్పుడు వాహనాలు లోపలికి రావడం గానీ పెద్ద ఎత్తున వ్యాపారం నడవాలంటే నగరాన్ని ఆనుకొని 20 నుంచి 30 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి అంత విస్తీర్ణంలోని పండ్ల మార్కెట్ ను నిర్మించినప్పుడు మాత్రమే పూర్తిస్థాయి మార్కెట్ గా కొనసాగుతుందని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కొంగ వీరస్వామి హాజరు కాగా ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క మొగిలి, ఏఐకెఎస్ఎస్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్, ఏఐకేఎస్ జిల్లా కన్వీనర్ సుధమల్ల భాస్కర్, ఓదెల రాజయ్య, ప్రజా సంఘాల నాయకులు సోమ రామ్మూర్తి, నున్న అప్పారావు, కుమార్ గాడ్గే, ఊరటి హంసల్ రెడ్డి, సిర్ల రవీందర్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బొల్లు ఎల్లయ్య, లడే మోహన్ రావు, బరపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు కన్వీనర్ గా సోమిడి శ్రీనివాస్ ను ఎన్నుకొని 11 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.



### సమావేశంలో చేసిన తీర్మానాలు :

వరంగల్‌లో నూతన పండ్ల మార్కెట్‌ను పూర్తిస్థాయిలో అమ్ముకునే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి, వరంగల్ సిటీని ఆనుకొని 20 నుండి 30 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి పూర్తిస్థాయి మార్కెట్ ను ఉపయోగపడే విధంగా నిర్మించాలి, రైతులు పండ్లను నిలువ చేసుకునే విధంగా కోల్డ్ స్టోరేజ్ ను ప్రభుత్వం నిర్మాణం చెయ్యాలి

పీపుల్స్ డైరీ

వరంగల్

శుక్రవారం, 3 జూలై 2026

సంపుటి : 18, సంచిక : 118



# చాకలి కులానికి ఎస్సీ హోదా కల్పించాలి

## చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి - 9వ వార్షికోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**గణపురం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** చాకలి కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, ఇందుకోసం ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని చాకలి ఎస్సీ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. సమితి 9వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేసేందుకు నిర్వహిస్తున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి మండలంలోని చాకలి కులస్తులంతా భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. గణపురం మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి, వర్కింగ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఏదుల శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు జంగపల్లి సర్వేశం, జిల్లా యువజన అధ్యక్షుడు పసునూటి శంకర్ పాల్గొని మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు ఎన్నిండ్ల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాకలి వర్గానికి సామాజిక న్యాయం జరిగేలా ఎస్సీ హోదా కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసి చాకలి వర్గానికి న్యాయం చేయాలని అన్నారు. ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించడంతో పాటు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వాషర్‌మెన్ ఫెడరేషన్‌కు తగిన నిధులు కేటాయించడం, ప్రభుత్వ శాఖల్లో ధోబీ పోస్టులను చాకలి వర్గానికే కేటాయించడం, కాంట్రాక్టు పనులకు ప్రాధాన్యం ఇవ్వడం, కులవృత్తిలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందించడం, "చాకలి బంధు" పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 50 ఏళ్లకే పెన్షన్, పీఎఫ్--ఈఎస్ఐ, హెల్త్ కార్డుల అమలు, చాకలి ఇనాం భూముల పంపిణీ, చాకలి ఐలమ్మకు తగిన గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చాకలి కుల పెద్ద మనుషులు వైనాల వెంకటేశ్వర్లు, పసునూటి వెంకన్న, ఎన్నిండ్ల సమ్మయ్య, నేరెళ్ల సారయ్య, వైనాల భాస్కర్, పసునూటి రాజు, రజక సంఘం సభ్యులు పసునూటి శంకర్, ఎన్నిండ్ల శంకర్, వంచనగిరి అశోక్, నేరెళ్ల శంకర్, వంచనగిరి అశోక్, పసునూటి పరమేష్, రామడుగు కుమార్, పసునూటి పరమేష్, పసునూటి సాయి తేజ, ఎన్నిండ్ల శివమణి, పసునూటి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన సీఐ



**చిట్యాల, జులై 2 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె జీవన్ కుమార్‌ను చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులకు దీవెనలు



**చిట్యాల, జులై 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉడుత వనక్క చంద్రమౌళి దంపతుల పుత్రుడైన శివకుమార్ వెడ్స్ జ్యోతి వివాహ రిసెప్షన్ కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీదర్ రెడ్డి బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి రావుల రాకేష్ బూత్ అధ్యక్షులు ముఖ్యర మహేందర్ పరకాల రఘు చేరాలు గుండ మణి కుమార్ ర్యాకం శ్రావణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు సహకరించాలి



**గణపురం, జూలై 02 (పీపుల్స్ డైరీ) :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని తహసీల్దార్ రాజేశ్వరరావు కోరారు. గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో బీఎల్ఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 24వరకు సర్ కార్యక్రమం కొనసాగుతుందని, బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవడానికి, చిరునామా మార్పులు, జాబితాలోని తప్పుల సవరణలకు ఇదే సరైన సమయం. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. ఓటర్లు ఫారంలో పాస్‌పోర్ట్ సైజు ఫోటో, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్, తల్లిదండ్రుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. 2002లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జాబితాలో తల్లిదండ్రులు లేదా గ్రాండ్‌పేరెంట్స్ పేరు ఉంటే ఆ వివరాలను కూడా ఫారంలో పేర్కొనాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు http://voters.eci వెబ్‌సైట్ నుండి ఫారం డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసి అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు, అనర్హులను తొలగించేందుకు ప్రజలందరూ బీఎల్ఓలకు పూర్తిగా సహకరించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన పరిశీలనాధికారి

### ఉపాధ్యాయులు, విద్యార్థులకు సూచనలు చేసిన జిల్లా పరిశీలనాధికారిజనార్ధన్‌రావు

**గణపురం, జూలై 02 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలను గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశీలనాధికారి, మధ్యాహ్న భోజన పథకం డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ వి.ఎస్. జనార్ధన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా, పరిపాలనా వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డుల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో నమోదైన నూతన ప్రవేశాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, వివిధ ల్యాబొరేటరీల నిర్వహణ, పాఠశాల మౌలిక వసతులు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, మధ్యాహ్న భోజన పథకం సిబ్బందితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జనార్ధన్ రావుతో జిల్లా సి.ఎం.ఓ రమేష్ పాల్గొని పాఠశాల నిర్వహణను పరిశీలించారు.





## విద్యార్థుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### వరంగల్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ మహేష్



**చిట్యాల, జులై 2 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా ఫీజుల భారం హాస్టల్ సౌకర్యాల లోపం స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడం పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని విసికె విముక్తి చిరుతల కచ్చి పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి శనగరపు మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేద మధ్యతరగతి విద్యార్థులు అధికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యా శాఖ అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా స్కాలర్‌షిప్‌లను సమయానికి విడుదల చేయడం హాస్టల్ సౌకర్యాలను మెరుగుపరచడం పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం ద్వారా మాత్రమే విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.

# పేకాట స్థావరంపై మెరుపుదాడి...

## 8 మంది అరెస్ట్.. నగదు, మొబైల్ ఫోన్ల స్వాధీనం - మైలారం శివారులో గుట్టుచప్పుడు కాకుండా పేకాట

### రూ.10,500 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం

### అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**గణపురం, జూలై 02 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా సీసీఎస్ పోలీసులు గురువారం గణపురం మండలంలోని మైలారం గ్రామ శివారులో పేకాట స్థావరంపై మెరుపుదాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాటలో నిమగ్నమైన ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో నిందితుల వద్ద నుంచి రూ.10,500 నగదుతో పాటు 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం గణపురం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో పేకాట, జూదం, ఇతర అక్రమ కార్యకలాపాలను ఏమాత్రం సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో పేకాట లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

### మాజీ ఎంపిటిసి అనిల్



**చిట్యాల, జులై 2(పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వానాకాలం రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లి విరుస్తుందని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటూ పని చేస్తుందని చిట్యాల మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు వానాకాలం రైతు భరోసా కోసం 9 వేల కోట్లు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. అనేకమైన ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన మరియు ప్రగతి ప్రణాళికలు సమర్థవంతంగా అమలవుతున్నాయన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం వేగంగా తీసుకుంటున్న చర్యలు హర్షనీయమన్నారు.



## పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు

**ఏన్కూర్, జులై 2, (పీపుల్స్ డైరీ) :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పీ ఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని 2023 జూలై నుంచి అమలు కావలసిన నూతన పి ఆర్సీ పై ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల మరియు బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసివేసిన ప్రతి పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తామనటం సమంజసం కాదని, వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. హెల్త్ కార్డుల విధి విధానాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని అన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, నిత్యావసర ధరలు పెరుగుతున్నందున పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లను వెంటనే విడుదల చేయాలన్నారు. హెల్త్ కార్డులపై వెంటనే వైద్యం అందించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్ పిఈటీ పోస్టులను అప్గ్రేట్ చేస్తూ పదోన్నతి కల్పించాలన్నారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ, యుఆర్ఎస్ సిఆర్టిల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్,మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షురాలు వి. శ్రీదేవి, కోశాధికారి బి. నరసింహారావు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాఘవరావు, శంకర్రావు, మండల నాయకులు బి.రవికుమార్, జి.శైలజ,ఏ.కృష్ణ బి. లక్ష్మి పాల్గొన్నారు.

## అక్కినాపురం తండాలో చిరుత కలకలం

**ఏన్కూరు, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూర్ మండల పరిధిలోని అక్కినాపురం తండా గ్రామ శివారు రాజారావుపేట సెక్షన్‌లో చిరుతపులి సంచరించినట్లు అనుమానాలు వ్యక్తమవడంతో గ్రామస్థుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. గురువారం ఉదయం అక్కినాపురంతండాకు చెందిన ఓ రైతు తన వ్యవసాయ పొలాన్ని పరిశీలించేందుకు వెళ్లగా, పొలంలో పెద్ద జంతువుకు చెందిన కాలి ముద్రలు కనిపించాయి. వాటిని గమనించిన రైతు వెంటనే గ్రామానికి చేరుకుని స్థానికులకు సమాచారం అందించడంతో పాటు అటవీశాఖ అధికారులకు కూడా సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న కొత్తగూడెం అటవీ డివిజన్ పరిధిలోని జూలూరుపాడు రేంజ్ ఎఫ్ఆర్వో తేజస్వి ఆదేశాల మేరకు వినోబానగర్ బీట్ ఆఫీసర్ బి. బాలాజీ గ్రామ పెద్దలు,రైతులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టారు. అనవాళ్ళ ప్రకారం అది నక్కగా అటవీ అధికారులు తేల్చారు. వదంతులను నమ్మకుండా అధికారులకు సహకరించాలని కోరారు.





## మండలంలో సర్ ప్రారంభం



**చిట్యాల, జులై 2(పీపుల్స్ డైరీ) :** మండలంలోని తిరుమలాపురం గ్రామంలో మొదలైన భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను తాసిల్దార్ వసంతరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ బిఎల్వోలు డోర్ టు డోర్ ఎన్యూమరేషన్ పత్రాలు అందజేస్తారని ఓటర్లు వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకొని ఆ ఫారాలను నింపి తిరిగి బిఎల్వోలకు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా కచ్చితంగా మార్చడానికి అలాగే కొత్త ఓటర్లను నమోదు చేయడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు.

## ఈనెల 12న ప్రవేశ పరీక్ష : డీఈఓ

**చిట్యాల, జులై 2 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో ఎంపిక కాబడిన మూడు కేజీబీవీ కేంద్రాలైన చిట్యాల టేకుమట్ల కాటారం యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెన్స్‌లలో ఈ నెల 12న 6 వ తరగతికి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ముద్దమల్ల రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష ఉదయం 11.00 గంటల నుండి 01.00 గంటల వరకు జరుగుతాయన్నారు. ఎంపికైన విద్యార్థులకు 6వ తరగతి నుండే జాతీయ స్థాయిలో జేఈఈ నీట్ క్లాట్ వంటి పోటి పరీక్ష లకు అనుగునంగా భోధన చేయబడునని తెలిపారు. మంచి హాస్టల్ వసతి నాణ్యమైన భోధన ఎస్ఓపి ద్వారా రుచికరమైన భోజనం తదితరాలు అందించబడునన్నారు. విద్యార్దులకు అకాడమిక్ తో పాటు యోగ కరాటే, గ్రందాలయము, ఖాన్ అకాడెమి ఫిజిక్స్ వాలా టైలరింగ్ కంప్యూటర్ భోదన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి కోర్సులు విద్యార్థులకు అందించబడునని తెలిపారు. పూర్తి వివరాలకు సంబందిత కేజీబీవీ కేంద్రాలలో స్పెషల్ ఆఫీసర్‌ను సంప్రదించాలన్నారు.



## నాలుగెకరాలలోపు రైతుల ఖాతాల్లో భరోసా నిధులు జమ

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**



**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి 4 ఎకరాల వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 2,98,513 మంది రైతులకు 255.75 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలుపుతూ, నియోజకవర్గాల వారీగా రైతు భరోసా జమ వివరాలు వెల్లడించారు. ఖమ్మం నియోజకవర్గంలో 16,197 మంది రైతులకు రూ.14.69 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో 71,029 మంది రైతులకు రూ.58.08 కోట్లు, సత్తుపల్లి నియోజక వర్గంలో 74,682 మంది రైతులకు రూ.62.19 కోట్లు, మధిర నియోజకవర్గంలో 78,832 మంది రైతులకు రూ.66.28 కోట్లు, వైరా నియోజకవర్గంలో 56,673 మంది రైతులకు రూ.53.78 కోట్లు, ఇల్లందు నియోజక వర్గంలోని కామేపల్లి మండలంలోని 1,100 మంది రైతులకు రూ.73 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన పెట్టుబడి సకాలంలో అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా మొత్తాన్ని నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ప్రయోజనం అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

**ఏన్కూర్ మండలంలో అయిల్ పామ్ తోటలను సందర్శించి, సాగు ప్రక్రియ విధానం పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఏన్కూర్, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, ఆయిల్‌పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. గురువారం ఏన్కూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతు కాటా హరినాథ్‌బాబు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో తిరుగుతూ ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదల, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), అంతర పంటల సాగు, మొక్కల సంరక్షణ, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థా యిలో పరిశీలించారు. రైతుతో మాట్లాడిన కలెక్టర్ పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, ప్రభుత్వ సబ్సిడీలు, దిగుబడి, మార్కెటింగ్, రైతులకు లభిస్తున్న ధరలు, అంతర పంటల ద్వారా వస్తున్న అదనపు ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఆయిల్‌పామ్ పంటకు ప్రారంభ దశలో ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ సబ్సిడీ రూపంలో సహకారం అందిస్తోందని, పంట దిగుబడి వచ్చిన తర్వాత రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇతర సంప్రదాయ పంటలతో పోలిస్తే సాగు ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు లాభాలు అధికంగా ఉంటాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంటపై ఆకాల వర్షాలు, రాళ్ల వానలు, చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందని, కోతులు, అడవి పందుల వంటి జంతువుల వల్ల కూడా పెద్దగా నష్టం ఉండదని వివరించారు. మందుల వినియోగం, నిర్వహణ వ్యయం కూడా ఇతర పంటల తో పోలిస్తే తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మూడు సంవ త్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన రైతులకు ప్రస్తుతం దిగుబడి ప్రారంభమైందని, వారి విజయాన్ని చూసి ఇతర రైతులు కూడా ఈ పంట సాగు వైపు ముందుకు రావాల ని పిలుపునిచ్చారు. వరి, పత్తి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపడితే రైతులకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందని తెలిపారు. నాల్గవ సంవత్సరం నుంచి ప్రతి ఎకరాకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. తొలి నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకుని అదనపు ఆదాయం కూడా పొందవచ్చని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలను తక్కువ ధరకు అందజేస్తోందని తెలిపారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపా తం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాల ని కోరారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని, కొణిజెర్ల మండలంలో ఏర్పాటు చేసిన కొత్త ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం టన్ను ధర సుమారు రూ.23 వేల వరకు ఉండటంతో రైతులకు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. చిన్న, సన్న కారు రైతులు, మహిళా రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మొక్కలు నాటడం, డ్రిప్ ఏర్పాటు, సాంకేతిక సూచనలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అన్ని అంశాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ పర్యటనలో ఏన్కూరు తాసిల్దార్ శేషగిరిరావు, గోద్రెజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గురుకులాలు పూర్తి చేయాలి

**రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం, జూలై 02 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా వైరా పట్టణంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల నమూనా మ్యాపులు, పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ... భవిష్యత్ తరాలకు ప్రపంచస్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌలిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. సామర్థ్యం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన విద్యా వాతావరణాన్ని ఈ గురుకులాలు అందిస్తాయని అన్నారు. నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## దోపిడీ ముఠా అరెస్ట్... నిందితులలో ఆర్ఎస్ఐ, కానిస్టేబుల్

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్..**



**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** అక్రమ మార్గములో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో అమాయకులను మోసం చేస్తున్న 12 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. గురువారం సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్లూరు ఏసిపి మాట్లాడుతూ... జూన్ 25న సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో మోసపోయిన బాధితుడైన కడప జిల్లా, పొద్దుటూరు కు చెందిన కుర్రా గంగాధర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. అక్రమార్జనకు అలవాటు పడిన కొంతమంది నిందితులు డమ్మీ చిల్డ్రన్ నకిలీ కరెన్సీ తో అమాయక ప్రజలను మోసంచేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక పోలీస్ బృందం బుధవారం ఉదయం గంగారం లో తనిఖీ చేసి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. ఈ కేసులో గంగారం 15వ బెటాలియన్ కానిస్టేబుల్ ముల్లగిరి వర్ధన్, ఆర్ఎస్సై బేరా కేశవరావు లు కూడా ఉన్నారని పేర్కొన్నారు. నిందితుడు ముందుగా సిమ్ కార్డులను తీసుకొని ఆ సిమ్ ల ద్వారా ఏదో ఒక నంబర్ కు ఫోన్ చేసేవాడిని, ఎవరైనా అమాయకులు ఫోన్ ఎత్తితే "నా పేరు మహేందర్ రెడ్డి,ఏ బాలగంగాధర్ఏ చంద్రంఏచంటి బాబు అని ఒక్కొక్కరికి ఒక్కొక్క పేరు చెబుతూ... నేను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాను, నా ఎకౌంట్లో 2 కోట్ల రూపాయలు బ్లాక్ మని వున్నది, నాకు ఇన్కమ్ టాక్స్ సమస్యలు వున్నాయి. నేను అట్టి బ్లాక్ మని ని వైట్ మని గా మార్చాలనుకుంటున్నాను. మీరు ఎవరైనా నాకు డబ్బులు ఇస్తే అందుకు బదులుగా మీకు ఒకటికి, నాలుగు రెట్లు డబ్బులు ఇస్తాను, అట్టి డబ్బులను నగదు రూపములో గాని, ఎకౌంట్ ద్వారా గాని ఇస్తాను అని చెప్పి, మీరు నా మీద నమ్మకం వుంచి నేను చెప్పిన చోటుకు డబ్బులు తీసుకొని వస్తే, మా మనిషి మీ వద్దకు వస్తాడు, అతనికి ఆ డబ్బులు చూపించి, మీ ఎకౌంట్ నంబర్ ఇస్తే నేను ఒకటికి, నాలుగు రెట్లు డబ్బులు మీ ఎకౌంట్లో వేస్తాను, మీరు 10 లక్షల రూపాయలు కనుక నాకు డబ్బులు ఇస్తే మీకు 40 లక్షల రూపాయలు మీ ఎకౌంట్ లో వేస్తాను, మీరు ఆ డబ్బులలో నుండి పన్నెండు లక్షల రూపాయలు తీసుకొని , నాకు మీరు ఇచ్చిన పది లక్షలు పోను మిగతా పద్దెనిమిది లక్షలు నాకు క్యాష్ ఇవ్వండి అని వారికి ఈ విధముగా ఆకర్షించే మోసపు మాటలు చెప్పేవాడిని తెలిపారు. మాటలు నమ్మి చెప్పిన చోటకు వచ్చే వ్యక్తులకు నమ్మకం కలిగించేలా మాటలు చెప్పి తన మనిషిని వారి వద్దకు "డమ్మీ చిల్డ్రన్ కరెన్సీ నోట్లు" వున్న బ్యాగును ఇచ్చి పంపేవారని, ఇచ్చిన ఒరిజినల్ డబ్బులు తన మనిషి లెక్కబెట్టే సమయములో ముందుస్తూ ఏర్పాటు చేసుకున్న ముఠా సభ్యులలోని ఒరిజినల్, నకిలీ పోలీసులు ముందే ఏర్పాటు చేసుకున్న కార్లలో వెళ్ళి వారిని దొంగనోట్లు వ్యాపారం చేస్తున్నారని, లేదా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని వారిని బెదిరించి, అవసరమైతే వారిని, వాళ్ళతో పాటు ముఠా ఏర్పాటు చేసుకున్న వాళ్ళ మనిషిని కూడా వారికి అనుమానం రాకుండా కొట్టి వాళ్ళ దగ్గర డబ్బులు లాక్కొని వచ్చేలా ముందే పథకం వేసుకొని ఒక కుట్ర పన్ని దోపిడీ చేస్తున్నారని తెలిపారు.

## ఓటరు నమోదు ప్రక్రియలో ఇబ్బందులు తొలగించాలి

**కాంగ్రెస్ నాయకులు మండవ చంద్రయ్య**



**కోదాడ, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** భారత ఎన్నికల సంఘం చేపడుతున్న (సర్) ఓటు నమోదు ప్రక్రియలో సామాన్య ప్రజలు, వృద్ధులు మరియు చదువురాని వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మునగాలలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. (సర్) ఓటు నమోదుకు సంబంధించిన ఫారాలలో ఉన్న నిబంధనలు, ముఖ్యంగా బంధుత్వాల వివరాల వంటి కాలమ్‌లు నిరక్షరాస్యులలో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులు పూర్తి చేయడం తెలియక ఎంతో మంది అర్హులైన వృద్ధులు, సామాన్యులు ఓటు హక్కుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలతో ఇలాంటి ఇబ్బందికర ప్రక్రియలు చేయించడం సరికాదని ఆయన హితవు పలికారు.

## ప్రభుత్వాల వైఫల్యంతోనే యువత మత్తుకు బానిసవుతోంది

**పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్, జిల్లా కార్యదర్శి జక్కుల భరత్**




**ఖమ్మం, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం యువతకు సరిపడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాయని, దీనివల్ల నిరాశకు గురైన యువత పక్కదారులు పడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పి.వై.ఎల్ (ప్రగతిశీల యువజన సంఘం) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్, జిల్లా కార్యదర్శి జక్కుల భరత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ అధ్యక్షతన పి.వై.ఎల్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు మాట్లాడుతూ... ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ధ్వజమెత్తారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే యువతకు పెద్దపీట వేస్తామని, ఉద్యోగాల జాతర చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగుల ఆశలపై నీళు చల్లిందని విమర్శించారు. చదువు పూర్తి చేసుకుని, ఏళ్లకేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు సరైన ఉపాధి దొరకక మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. సమాజానికి వెన్నెముకగా నిలవాల్సిన యువశక్తి.. ఉపాధి లేక, భవిష్యత్తు అగమ్యగోచరంగా మారడంతో తీవ్ర నిరాశలో మునిగిపోతోంది. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని డ్రగ్స్, గంజాయి మాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వాల వైఫల్యం వల్లే నేడు గల్లీ గల్లీలో గంజాయి, మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభిస్తూ యువత జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నాయి." అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ?యువత పక్కదారులు పట్టి నేరాల వైపు మళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, కొత్త పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అలాగే మత్తు పదార్థాల రవాణాను ఉక్కుపాదంతో అణచివేయాలని కోరారు. యువతను రక్షించుకోవడానికి, ఉపాధి హక్కు కోసం రాబోయే రోజుల్లో పి.వై.ఎల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ?ఈ సమావేశంలో పి.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు మామిడాల వెంకటేష్, తోట రమేష్, మక్కా రవీందర్, ఇస్లావర్తి రమేష్ పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**వైరా పట్టణం, పల్లిపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూలై 2 (పీపుల్స్ డైరీ) :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో ప్రతి వివరాన్ని అత్యంత బాధ్యతతో నమోదు చేయాలని సూచించారు. గురువారం వైరా పట్టణంతో పాటు కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న విధానం, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ నిష్పాక్షికంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహిం చాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారాలు పంపిణీ చేసే సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలు, అపోహలను నివృత్తి చేసి, అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేదా అపోహలకు తావులేకుండా చైతన్యం కల్పించడం బీఎల్ఓల ముఖ్య బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, సూపర్వైజర్లు, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులున్నారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com